


**గౌతమ్ న్యూస్**
తెలుగు దిన పత్రిక




హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 183, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, శుక్రవారం - 09- ఆగష్టు - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


2

## ఢిల్లీ లిక్కర్ కేసు కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు

కేజ్రీవాల్ సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం ఢిల్లీ హైకోర్టు తిరస్కరించిన విషయం

## భారత రెజ్లర్‌పై మూడేళ్ల నిషేధం



అంతిమ్‌తో పాటు ఆమె సహాయక సిబ్బంది మొత్తాన్ని తక్షణమే స్వదేశానికి తిరిగి రావాల్సిందిగా భారత ఒలింపిక్ సంఘం ఆదేశం

## 413కు చేరిన వయనాడ్ మృతుల సంఖ్య


2

ఇంకా 152 మంది ఆచూకీ తెలియాల్సివుంది

బాధితులకు మూడు దశల్లో పునరావాసం కల్పిస్తాం

లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లు..

## కేంద్రం V/s విపక్షాలు


2లో

- ఇది రాజ్యాంగ విరుద్ధ బిల్లు: కాంగ్రెస్
- రాజకీయ కుట్రతోనే సవరణ బిల్లు: ఎస్పీ
- స్టాండింగ్ కమిటీకి పంపాలి: ఎన్సీపీ
- మత స్వేచ్ఛకు భంగం: ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ..
- బిల్లును సమర్థించుకున్న రిజిజు..

# తెలంగాణకు పెట్టుబడులే లక్ష్యం..



- కామ్‌కాస్ట్ కంపెనీతో మంత్రి శ్రీధర్‌బాబు చర్చలు..
- అమెరికాలో సీఎం రేవంత్ టీమ్ బిజీబిజీ
- హైదరాబాద్ లో కామ్‌కాస్ట్ కంపెనీ పెట్టేందుకు సీనియర్ లీడర్‌షిప్ టీమ్‌తో సుధీర్ఘంగా చర్చలు
- లా కమిషన్ ఆఫ్ ఇండియా సహకారంతో ఆగస్టు 10న యూనివర్సిటీలో సదస్సు

హైదరాబాద్: తెలంగాణకు పెట్టుబడులే లక్ష్యంగా అమెరికాలో సీఎం పర్యటన కొనసాగుతుంది. ఒక వైపు సీఎం రేవంత్ రెడ్డి మరోవైపు మంత్రి శ్రీధర్ బాబు పెట్టుబడులకోసం ముందుకు వెళ్తున్నారు. దానిలో భాగంగా యుఎస్‌లో మెల్ పెన్నా EVP , రిక్ రియోబోల్లి CTO, మైక్ క్రిసాపుల్లి-CIO , ఇతరులతో కూడిన గ్లోబల్ మీడియా, టెక్నాలజీ కంపెనీ కామ్‌కాస్ట్ యొక్క సీనియర్ లీడర్‌షిప్ టీమ్‌తో చాలా ఆకర్షణీయంగా చర్చ జరిగింది. ఈ

వివరాలు 2లో..



సమావేశానికి తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు హాజరు అయ్యారు. వారితో తెలంగాణ పెట్టుబడులపై ప్రస్తావించారు. హైదరాబాద్ లో కామ్‌కాస్ట్ కంపెనీ పెట్టేందుకు సీనియర్ లీడర్‌షిప్ టీమ్‌తో సుధీర్ఘంగా చర్చలు నిర్వహించారు. కాగా.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిజ్ఞానం ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులకు కేంద్రంగా మారింది. ప్రపంచవ్యాప్తంగా AI వినియోగం గణనీయంగా పెరుగుతుండటంతో, మంత్రుల పర్యటన.. ప్రభావవంతమైన వినియోగంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది.

## ఉన్నమాట అంటే ఉలుకిపాటు ఎందుకు?


2లో

- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హరీశ్‌రావు
- కాంగ్రెస్ హయాంలో గ్రామ పంచాయతీలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయి
- మేం పదేపదే అబద్ధం చెబుతున్నామని మంత్రి సీతక్క అంటున్నారు
- ప్రభుత్వం 9వ నెలలోకి అడుగుపెడుతున్నపటికీ గ్రామ పంచాయతీలకు 9 పైసలు కూడా చెల్లించలేదు

## ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి ..


2లో

అధికారం ఉంది కదా అని చంద్రబాబు విలువలకు తిలోదకాలు ఇచ్చి దారుణలకు పాల్పడుతున్నారు

మెజార్టీలేని చోట ప్రలోభాలకు గురిచేయడం, పోలీసులతో భయపెట్టి ఓట్లు వేయించు కున్నారు

మెజార్టీ లేకున్నా దొడ్డిదారిన గెలిచేందుకు చంద్రబాబు కూటమి

# ఏపీలో త్వరలో జన్మభూమి-2 ప్రారంభం..

- టీడీపీ పొలిట్‌బ్యూరో కీలక నిర్ణయం.. వారికే నామినేటెడ్ పోస్టులు..!
- త్వరలోనే మొదటి దశ నామినేటెడ్ పోస్టుల భర్తీ చేయాలి
- రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు పైరవీకు తావులేకుండా, కష్టపడ్డ కార్యకర్తలకు నామినేటెడ్ పోస్టుల భర్తీ చేపడుతాం
- పోలవరం, అమరావతి నిర్మాణాలపై చర్చ
- టీడీపీ హయాంలో పెండింగులో ఉన్న నీరు-చెట్టు బిల్లుల చెల్లింపులపై చర్చించాం


వివరాలు 2లో..

అమరావతి: టీడీపీ పొలిట్‌బ్యూరో సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంది.. మంగళగిరిలోని తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన పొలిట్ బ్యూరో సమావేశమైంది.ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జన్మభూమి-2 ను ప్రారంభించాలని టీడీపీ పొలిట్‌బ్యూరోసమావేశం నిర్ణయం తీసుకుంది. నైపుణ్య గణన దేశంలోనే తొలిసారిగా చేపట్టాలని, ఎస్సీ వర్గీకరణను జిల్లా యూనిట్‌గా చేపట్టాలని, త్వరలోనే మొదటి దశ నామినేటెడ్ పోస్టుల భర్తీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అదేవిధంగా పార్టీ సభ్యత్వ నమోదును ప్రారంభించాలని, పేదరిక నిర్మూలనపై చర్చ జరిగిందని మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. ప్రభుత్వానికి ఇస్తున్న సమయాన్ని అంతే స్థాయిలో పార్టీకి కేటాయించాలని నిర్ణయం

## ఫ్లీజ్.. మాకు నాలుగు కుంకీ ఏనుగులు ఇవ్వండి..


2లో

- కర్ణాటక సీఎంతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భేటీ
- బెంగళూరు పర్యటనలో ఉన్న పవన్ కల్యాణ్
- ఎర్రచందనం స్మగ్లింగ్‌ను అడ్డుకోవడానికి సహకరించాలి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ గురువారం నాడు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిశారు.

# భారత్‌ను వీడిన షేక్ హసీనా టీమ్..

- గుర్తు తెలియని ప్రదేశానికి పయనం
- యూకే విదేశాంగ కార్యదర్శికి జైశంకర్ ఫోన్
- ఆమె టీమ్ సభ్యుల్లో ఎవరు వెళ్లారో, ఎవరో ఉన్నారనేదానిపై స్పష్టత లేదు
- హసీనా భారత్ వీడి వెళ్లే ప్లాన్‌పై తమకు ఎలాంటి అప్‌డేట్ లేదు


2లో

న్యూఢిల్లీ: బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలు హింసాత్మకంగా షేక్ హసీనా ప్రధాని పీఠం నుంచి దిగిపోవడమే గాక.. దేశాన్ని వీడిన సంగతి తెలిసిందే. హసీనా, ఆమె సోదరితోపాటు ఆమె టీం మొత్తం ప్రస్తుతం భారతలోనే ఉన్నారు. యూపీలోని హిండన్ ఎయిర్‌బేస్‌లో ఆశ్రయం


2లో

60 రోజుల పాలనలో

## రోజుకో హత్య

- ఏపీలో వాగ్నర్ గ్రూప్ తరహాలో హత్యలు జరుగుతున్నాయి
- రాష్ట్రంలో ఈ హత్యలకు ఎవరు పాల్పడుతున్నారో అందరికీ తెలుసు
- బడ్జెట్‌లో పోలవరానికి నిధులు కేటాయించకుండా ఎలా ప్రాజెక్ట్ నిర్మాణం ఎలా పూర్తి చేస్తారు
- తెలంగాణ నుంచి ఏపీ జెన్‌కోకు రూ. 7000 కోట్ల బకాయిలు రావాలి

# ఉరకలెత్తుతున్న కృష్ణమ్మ ..



- ఆయా ప్రాంతాల ప్రజల అప్రమత్తం!
- నిండు కుండలా పులిచింతల ప్రాజెక్టు
- ప్రకాశం బ్యారెజికి పెరుగుతున్న వరద ప్రవాహం
- రెండున్నర లక్షల క్యూసెక్కులకు పైగా నీరు సముద్రంలోకి..

అమరావతి: నాగార్జున సాగర్, పులిచింతలకు భారీగా వరద కొనసాగుతోంది. ప్రాజెక్టుల నీటి నిల్వ పూర్తి స్థాయికి చేరుకున్నాయి. నాగార్జునసాగర్ కు ఇన్ ఫ్లో 3,19,408 క్యూసెక్కులు కాగా, దిగువకు 2,89,356 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. దీంతో పులిచింతల నిండు కుండలా మారింది. పులిచింతలలో నీటి మట్టం పూర్తి స్థాయికి చేరింది. దీంతో ఎమ్మెల్యేలు భాష్యం ప్రవీణ్, శ్రీరాం తాతయ్య కలిసి బుధవారం 13 గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల చేశారు. తొలుత కృష్ణమ్మకు నేతలు పూజలు చేసి,

# పుణేలో 73కు పెరిగిన జికా వైరస్ కేసులు




మహారాష్ట్ర:మహారాష్ట్రలోని పుణేలో జికా వైరస్ కేసులు పెరుగుతున్నాయి. ఈరోజు కొత్తగా మరో ఏడు కేసులు నమోదయ్యాయి. దీంతో పుణేలో కేసుల సంఖ్య 73కు చేరుకున్నాయి. నివేదికల ప్రకారం... ఇప్పటి వరకు నలుగురు మరణించారు. అయితే, మృతుల అసలు కారణాలపై ఇంకా పూర్తి వివరాలు రావాల్సి ఉంది. జికా సోకిన వారిలో 26 మంది గర్భిణులు ఉన్నారు. ఈ వైరస్ సోకిన వారిలో మిగిలిన వారంతా ఆరోగ్యంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు. మృతి చెందిన నలుగురు రోగులు 68 నుంచి 78 ఏళ్ల వయస్కులు. “66 కేసులలో (నిన్నటి వరకు నమోదైన కేసులు) నాలుగు మరణాలు ఉన్నాయి. అయితే ఈ మరణాలు జికా వల్ల కాకపోవచ్చు. ఈ రోగులు ఇతర సమస్యల వల్ల కూడా బాధపడుతున్నారు. వారు వృద్ధులు” అని ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. మరణాలకు అసలు కారణంపై పూర్తి వివరాల కోసం పుణే మున్సిపల్ కార్పోరేషన్ ఆరోగ్య విభాగం నివేదికలను మహారాష్ట్ర ప్రభుత్వం డెత్ ఆడిట్ కమిటీకి పంపించింది. పుణేలో ఈ ఏడాది జూన్ 20న తొలి జికా వైరస్ కేసు నమోదైంది. ఎరంద్వానే ప్రాంతంలో 46 ఏళ్ల డాక్టర్, అతని 15 ఏళ్ల కూతురుకు పాజిటివ్ వచ్చింది.

# ఢిల్లీ లిక్కర్ కేసు
## కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు

ఢిల్లీ: ఢిల్లీ మద్యం పాలసీ సీబీఐ కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టు మరోసారి పొడిగించింది. సీబీఐ కస్టడీ గురువారంతో ముగియటంతో తీహార్ జైలు అధికారులు ఆయన్ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టులో హాజరుపరిచారు. విచారణ జరిపిన ప్రత్యేక కోర్టు కేజ్రీవాల్ సీబీఐ జ్యుడీషియల్ కస్టడీని మరోసారి ఆగస్ట్ 20వరకు పొడిగించింది. ఈ కేసులో సీబీఐ అరెస్ట్ చేయడాన్ని కేజ్రీవాల్ సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం ఢిల్లీ హైకోర్టు తిరస్కరించిన విషయం తెలిసిందే. లిక్కర్ కేసుకు సంబంధించి అరవింద్ కేజ్రీవాల్‌ను సీబీఐ సరైన కారణాలు లేకుండా అరెస్ట్ చేసిందని చెప్పలేమని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది.

# భారత రెజ్లర్‌పై మూడేళ్ల నిషేధం

ఢిల్లీ: పారిస్ ఒలింపిక్స్ సందర్భంగా క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడినందుకు భారత రెజ్లర్ అంతిమ్ పంఘల్‌పై భారత ఒలింపిక్ సంఘం చర్యలు తీసుకుంది. అంతిమ్‌పై మూడేళ్ల పాటు నిషేధం విధిస్తున్నట్లు ఐఓఏ ప్రకటించింది. అంతిమ్‌తో పాటు ఆమె సహాయక సిబ్బంది మొత్తాన్ని తక్షణమే స్వదేశానికి తిరిగి రావాల్సిందిగా భారత ఒలింపిక్ సంఘం ఆదేశించింది. అంతిమ్ అక్రిడేషన్‌పై ఆమె సోదరి ఒలింపిక్ విలేజ్‌లోకి ప్రవేశించేందుకు ప్రయత్నించడంతో పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన ఐఓఏ అంతిమ్‌పై సస్పెన్షన్ వేటు వేసింది. 19 ఏళ్ల అంతిమ్ ఒలింపిక్స్ తొలి రౌండ్‌లోనే ఓటమిపాలైంది. టర్కీ రెజ్లర్ చేతిలో పరాజయాన్ని ఎదుర్కొంది.

# 413కు చేరిన వయనాడ్ మృతుల సంఖ్య

కేరళ: కేరళలోని వయనాడ్‌లో భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటంతో చుట్టుపక్కల ప్రాంతాలు కకావికలమయ్యాయి. ఈ భారీ విపత్తుకు బలయినవారి సంఖ్య 413కి చేరింది. ఇంకా 152 మంది ఆచూకీ తెలియాల్సివుంది. వారి కోసం 10వ రోజు(గురువారం)కూడా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. కేంద్ర అధికారుల బృందం నేతృత్వంలో రక్షణ ఏజెన్సీలకు చెందిన వెయ్యిమందికిపైగా సభ్యులు గురువారం తెల్లవారుజాము నుంచే సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారు. గత కొన్ని రోజులుగా వయనాడ్, మలప్పురం జిల్లాలోని చలియార్ నది గుండా వెళ్లే ప్రాంతాల్లో ఈ బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయి. నది నుండి మృతదేహాలను, శరీరభాగాలను వెలికితీసి తొలుత వాటిని డీఎన్ఏ పరీక్షకు పంపి, అనంతరం వాటిని గుర్తిస్తున్నారు. ఆ తరువాత ఆ మృతదేహాలను ఖననం చేస్తున్నారు. ఆనంతరం ఆయా సమాధుల ముందు నంబర్ల రాసి, డీఎన్ ఏ రిపోర్టు ఆధారంగా బంధీకులకు అధికారులు తెలియజేస్తున్నారు. విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో వందకుపైగా సహాయక శిబిరాలు ఏర్పాటు చేయగా, 10వేలమందికిపైగా బాధితులు వీటిలో ఆశ్రయం పొందుతున్నారు. బాధితులకు మూడు దశల్లో పునరావాసం కల్పిస్తామని మంత్రివర్గ ఉపసంఘం తెలిపింది.

# ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి ..

అమరావతి : ముఖ్యమంత్రిగా పని చేసే వ్యక్తి ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉంటుందని మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ తెలిపారు. అధికారం ఉంది కదా అని చంద్రబాబు విలువలకు తిలోదకాలు ఇచ్చి దారుణలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. గురువారం ఆయన ఉమ్మడి విశాఖపట్నం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నర్సీపట్నం, పెందుర్తి , పాయకరావుపేట నియోజకవర్గంలోని స్థానిక సంస్థల ప్రతినిధులు ఎంపీటీసీ, జడ్పీటీసీలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జగన్ వారితో మాట్లాడారు. నిన్న జరిగిన విశాఖ జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో అధికార పార్టీ అన్యాయంగా వ్యవహరించారని దుయ్యబట్టారు. మెజార్టీలేని చోట ప్రలోభాలకు గురిచేయడం, పోలీసులతో భయపెట్టి ఓట్లు వేయించు కున్నారని విమర్శించారు. రాబోయే విశాఖ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీకి 600 మంది ప్రజా ప్రతినిధులు ఉన్నారని, టీడీపీకి 2 వందల మంది ప్రజాప్రతినిధులే ఉండగా పోటీకి సై అంటున్నారని తెలిపారు. మెజార్టీ లేకున్నా దొడ్డిదారిన గెలిచేందుకు చంద్రబాబు కూటమి ఎత్తులు వేస్తుందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో వైసీపీకి చెందిన ప్రజాప్రతినిధులు ఇచ్చే తీర్పు చాలా కీలకమని ఉద్ఘాటించారు. అధికార, ధనబలంతో చంద్రబాబు దారుణాలు చేస్తున్నారని, ప్రతి ఒక్కరినీ డబ్బుతో కొనలేరన్న సంకేతాలు పంపాలని సూచించారు. రాబోయే రోజుల్లో వైసీపీ శ్రేణులు ప్రజలకు మరింత చేరువై పనిచేస్తే ప్రజలే చంద్రబాబును నామరూపాల్లేకుండా చేస్తారని వెల్లడించారు. రాష్ట్రంలో జగన్ గురించి మాట్లాడితే ఎవరిని అడిగినా పలావు పెట్టాడు అంటారు. చంద్రబాబు గురించి అడిగితే బిర్యానీ పెడతానని మోసం చేశాడని అంటున్నారు. ఇప్పుడు పలావు పోయింది. బిర్యానీ పోయింది' అని అన్నారు.

# ఉన్నమాట అంటే ఉలుకిపాటు ఎందుకు?

హైదరాబాద్ : కాంగ్రెస్ హయాంలో గ్రామ పంచాయతీలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని, పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో పారిశుద్ధ్య నిర్వహణ సైతం కష్టంగా మారిందని మేం చెబుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఉలిక్కి పడుతున్నదని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. మేం పదేపదే అబద్ధం చెబుతున్నామని మంత్రి సీతక్క అంటున్నారని.. హరీశ్‌రావు మండిపడ్డారు.

ఏది అబద్ధం ?

ప్రభుత్వం 9వ నెలలోకి అడుగుపెడుతున్నపటికీ గ్రామ పంచాయతీలకు 9 పైసలు కూడా చెల్లించలేదు అనేది అబద్ధమా?.. కేంద్రం నుండి ఉపాధి హామీ, హెల్త్ మిషన్ వంటి పథకాల కింద వచ్చిన రూ. 2100 కోట్ల నిధులను గ్రామాలకు ఇవ్వకుండా దారి మళ్ళించింది అబద్ధమా? 15 ఆర్థిక సంఘం నుంచి వచ్చిన రూ. 500 కోట్ల నిధులను గ్రామ పంచాయతీలకు ఇవ్వకుండా ఆపింది అబద్ధమా? మాజీ సర్పంచ్‌లు పెండింగ్ బిల్లుల కోసం ఛలో సచివాలయం పిలుపు నిస్తే వారిని పోలీస్ స్టేషన్‌లలో నిర్బంధించింది అబద్ధమా? గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్యం అటకెక్కడం మేం చెప్పిన అబద్ధమా? గ్రామాల్లో పారిశుద్ధ్య లోపంతో డెంగీ, మలేరియా వంటి సీజనల్ రోగాలు ప్రబలడం అబద్ధమా? రెండు నెలలుగా పారిశుద్ధ్య కార్మికుల జీతాలు చెల్లించకపోవడం అబద్ధమా? 8 నెలలుగా జడ్పీటీసీలు, ఎంపీటీసీలకు గౌరవ వేతనం ఇవ్వకపోవడం అబద్ధమా? బీఆర్ఎస్ హయాంలో గ్రామ పంచాయతీలకు నెలనెల రూ. 275 కోట్లు, సంవత్సరానికి రూ. 3,300 కోట్ల నిధులు విడుదల చేసింది నిజం కాదా? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం వాస్తవాలను అంగీకరించకుండా, సమస్యలు పరిష్కరించకుండా ప్రతిపక్షాల గొంతు నొక్కాలనుకోవడం సరికాదు. ఈ ఎనిమిది నెలల కాంగ్రెస్ పాలనలో గ్రామాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయన్నది పచ్చి నిజం. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని గ్రామ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరుతున్నాను అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# ప్లీజ్.. మాకు నాలుగు కుంకీ ఏనుగులు ఇవ్వండి..



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ గురువారం నాడు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిశారు. వారు ఇరు రాష్ట్రాలకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. పవన్ కల్యాణ్ ప్రస్తుతం బెంగళూరు పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆ రాష్ట్ర సీఎంను కలిశారు. సిద్ధరామయ్యకు పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువా కప్పి సత్కరించారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌ను అడ్డుకోవడానికి సహకరించాలని పవన్ కల్యాణ్ కర్ణాటక సీఎంకు విజ్ఞప్తి చేశారు. వన్యప్రాణి, అటవీ సంరక్షణ అంశాలపై కూడా చర్చించారు.

### ప్లీజ్.. మాకు నాలుగు కుంకీ ఏనుగులు ఇవ్వండి.. సీఎం సిద్ధూను కోరిన డిప్యూటీ సీఎం పవన్

ఈ సందర్భంగా తమకు నాలుగు కుంకీ ఏనుగులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, కర్నాటక అటవీశాఖ అధికారులతో సమావేశమయ్యారు. ప్రధానంగా ఎర్రచందనం అక్రమ రవాణా నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నారు. ఇటీవల అటవీశాఖ అధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమీక్ష చేశారు. ఇందులో ఏనుగుల గుంపు రైతుల పొలాలను ధ్వంసం చేస్తున్న అంశం చర్చకు వచ్చింది. ఈ సందర్భంలో పంట పొలాలను నాశనం చేసే ఏనుగుల మందను తరమడానికి కుంకీ ఏనుగులు అవసరమని అటవీ శాఖ అధికారులు తెలిపారు. ఏపీలో రెండు కుంకీ ఏనుగులు అందుబాటులో ఉన్నాయని అధికారులు డిప్యూటీ సీఎంకు వివరించారు. కుంకీ ఏనుగుల కొరత ఉందని.. అందుకే ఏనుగుల్ని తరమలేకపోతున్నామని చెప్పారు. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగుల్ని తీసుకుంటే మంచిదని అభిప్రాయపడ్డారు. వెంటనే స్పందించిన పవన్ కళ్యాన్.. తానే స్వయంగా కర్ణాటక ప్రభుత్వాన్ని కోరతానని చెప్పారు. ఆయన అధికారులకు చెప్పినట్లుగానే బెంగళూరుకు వెళ్లారు. ఏపీకి ఆరు కుంకీ ఏనుగుల్ని ఇవ్వాలని అక్కడి ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేయనున్నారు.

# 60 రోజుల పాలనలో రోజుకో హత్య

ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో గత 60 రోజుల పాలనలో రోజుకో హత్య జరుగుతోందన్నారు వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి. రాష్ట్రంలో ఈ హత్యలకు ఎవరు పాల్పడుతున్నారో అందరికీ తెలుసు అంటూ కామెంట్స్ చేశారు. ఇదే సమయంలో బడ్జెట్‌లో పోలవరానికి నిధులు కేటాయించకుండా ఎలా ప్రాజెక్ట్ నిర్మాణం ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. కాగా, ఎంపీ విజయసాయిరెడ్డి పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొన్నారు. రాజ్యసభలో ఫైనాన్స్ బిల్లుపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా రాజ్యసభలో ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 60 రోజుల్లో 36 రాజకీయ హత్యలు జరిగాయి. ఎవరు ఈ హత్యలకు పాల్పడుతున్నారో అందరికీ తెలుసు. వాగ్నర్ గ్రూపు తరహాలో హత్యలకు పాల్పడుతున్నారు. రాష్ట్రంలో పోలీసు భద్రతను పెంచాలి, హోంశాఖకు తగిన నిధులు కేటాయించాలన్నారు. అలాగే, తెలంగాణ నుంచి ఏపీ జెన్‌కోకు రూ. 7000 కోట్ల బకాయిలు రావాలి. ఏపీకి బకాయిలు చెల్లించాలని కేంద్రం తెలంగాణకు ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ బకాయిలు ఇవ్వని నేపథ్యంలో పన్నుల వాటాలో కోత విధించాలి. ఏపీలో ఎన్డీఏ సీఎం, తెలంగాణలో కాంగ్రెస్ సీఎం మధ్య స్నేహం కొనసాగుతోంది. ఏపీ ప్రయోజనాలను తాకట్టు పెట్టే విధంగా ఈ స్నేహం కొనసాగితే అంగీకరించం. పోలవరం ప్రాజెక్టు సవరించిన అంచనాలను మేరకు నిధులు ఇవ్వాలి. పోలవరం ప్రాజెక్టుకు బడ్జెట్లో నిధులు కేటాయించలేదు. ఇలా కేటాయింపులు లేకుండా ప్రాజెక్టులు ఎలా పూర్తి చేస్తారు. క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ తగ్గించాలి. సేవింగ్స్ బ్యాంకు ఖాతాలపై జరిమానాలు వేయవద్దు. సమగ్రమైన జీవిత బీమా పథకాలు తీసుకురావాలి' అని అన్నారు.

# తెలంగాణకు పెట్టుబడులే లక్ష్యం..

మొదటి పేజి తరువాయి



ప్రభావవంతమైన వినియోగంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ౼× గ్లోబల్ సమ్మిట్ చాలా ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ ఈవెంట్‌గా సెప్టెంబర్ 5-6 తేదీలలో జరుగుతుంది. ఇందుకోసం ప్రచార కార్యక్రమాన్ని, వెబ్‌సైట్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేకంగా ప్రారంభించారు. హెచ్ఐసీసీ వేదికగా జరిగిన 2 రోజుల సదస్సు దేశ విదేశాల్లో విస్తృతంగా ప్రచారం పొందింది. సదస్సులో చర్చించాల్సిన ప్రధాన అంశాలను ఇప్పటికే ఎంపిక చేసి, వాటిపై అపార అనుభవం ఉన్న నిపుణులతో కీలక ప్రసంగాలు చేసేలా షెడ్యూలు నిర్ణయించారు. ఏఐ ఫర్ సోషల్ చేంజ్, సేఫ్ ఏఐ, పుషింగ్ బౌండరీస్ ఆఫ్ ఇన్నోవేషన్, ప్యారడిగ్మ్ షిఫ్ట్ ఇన్ ఇండస్ట్రీ తదితర అంశాలపై నిపుణులు చర్చిస్తారని.. గూగుల్, మైక్రోసాఫ్ట్, మెటా, యోట్టా, ఎన్‌విడియా వంటి ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు ఏఐలో భాగస్వాములుగా పనిచేస్తున్నాయని ఐటీ శాఖ అధికారి ఒకరు తెలిపారు. హైదరాబాద్ కేంద్రంగా గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమం నిర్వహించారు. వీటితో పాటు పరిశ్రమ భాగస్వాములు హైసియా, సీఐఐ, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్, నాస్కామ్ నాలెడ్జ్ పార్టనర్‌గా ఉన్నాయని తెలిపారు. ఇప్పుడు సమీర్‌పేటలోని నల్సర్ల యూనివర్సిటీలో ఏఐ సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. లా కమిషన్ ఆఫ్ ఇండియా సహకారంతో ఆగస్టు 10న యూనివర్సిటీలో సదస్సు ఉంటుందన్నారు.

# ఏపీలో త్వరలో జన్మభూమి-2 ప్రారంభం..

మొదటి పేజి తరువాయి

పార్టీకి కేటాయించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.జరిగిన ఎన్నికల్లో భారీ ఘన విజయం ఇచ్చిన ప్రజలకు,ఎన్డీయే పార్టీలకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి అభినందనలు తెలుపుతూ నిర్ణయం తీసుకున్నామన్నారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు పైరవీకు తావులేకుండా, కష్టపడ్డ కార్యకర్తలకు నామినేటెడ్ పోస్టుల భర్తీ చేపడుతామని తెలిపారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను పార్టీలో పెట్టి చర్చిస్తామన్నారు. కూటమిలో సభ్యులకు కూడా నామినేటెడ్ పోస్టులు ఉంటాయని అన్నారు. ఈ సమావేశం ముగిసిన తర్వాత మీడియాతో మాట్లాడిన ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు.. కార్యకర్తలకు నామినేటెడ్ పదవులిచ్చి వారికి సముచిత స్థానం కల్పించాలని పొలిట్‌బ్యూరో నిర్ణయించిందన్నారు.. పార్టీ కోసం పని చేసిన నేతలు.. కార్యకర్తలను ప్రభుత్వంలో భాగస్వామ్యం చేయాలని చంద్రబాబు సూచించారు. పార్టీ కోసం పని చేసినవారి జాబితా ఇప్పటికే పార్టీకి ఉంది. పార్టీ బలోపేతం కోసం పని చేసిన కార్యకర్తలకు మంచి స్థానం కల్పించే దిశగా కసరత్తు చేస్తున్నాం. సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టనున్నాం అన్నారు.. ఇక, పోలవరం, అమరావతి నిర్మాణాలపై చర్చ జరిగింది. ఈ రెండు ప్రాజెక్టులను గత ప్రభుత్వం విధ్వంసం చేసింది. నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రానికి జరిగే మేలు గురించి చర్చించాం.. కేంద్రం అందించిన సాయంపై పొలిట్ బ్యూరో హర్షం వ్యక్తం చేసిందన్నారు. మరోవైపు.. టీడీపీ హయాంలో పెండింగులో ఉన్న నీరు-చెట్టు బిల్లుల చెల్లింపులపై చర్చించామన్నారు పల్లా శ్రీనివాస్ రావు.. వైసీపీ చేసే దుష్ప్రచారాన్ని తిప్పికొట్టే అంశం మీద మాట్లాడుకున్నామని వెల్లడించారు.. ఇక, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ.. జన్మభూమి-2 త్వరలో ప్రారంభం కాబోతోందన్నారు. జన్మభూమి-2లో ప్రజల భాగస్వామ్యం.. దాతల భాగస్వామ్యాన్ని మరింత విస్తృతం చేసేలా ఉంటుంది. నామినేటెడ్ పోస్టుల్లో వడపోత జరుగుతోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసేలా నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యం ఉంటుందన్నారు. కూటమిగా గెలుపొందాం.. నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలోనూ అందరి ఆమోదంతో కూర్పు చేయాల్సి ఉంటుంది. పొత్తుల వల్ల టిక్కెట్లు దక్కని వారికి.. సరైన పదవులు దక్కని సీనియర్లకు నామినేటెడ్ పదవుల భర్తీ జరగనుందన్నారు. త్వరలోనే నామినేటెడ్ పదవుల భర్తీకి సంబంధించిన తొలి జాబితా విడుదల చేస్తాం. చంద్రబాబు నాయకత్వం.. పవన్ కల్యాణ్ పట్టుదల అవసరమని ప్రజలు భావించారు. ప్రజారంజక పాలన సాగిస్తూ.. పార్టీని ప్రభుత్వానికి అనుసంధానం చేసేలా ప్రణాళికలు ఏర్పాటు చేసుకుంటాం. తొలి ఐదు సంతకాలతో చంద్రబాబు ప్రజల్లో గొప్ప నమ్మకాన్ని కల్పించగలిగారని పేర్కొన్నారు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు కాల్వ శ్రీనివాసులు.

# ఉరకలెత్తుతున్న కృష్ణమ్మ ..

మొదటి పేజి తరువాయి



తొలుత కృష్ణమ్మకు నేతలు పూజలు చేసి, జలహారతి ఇచ్చి, సారె సమర్పించారు. పులిచింతల జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 175 అడుగులు కాగా గురువారం ఉదయానికి 167.94 అడుగులకు చేరింది. నీటి నిల్వ సామర్థ్యం 45.77 టీఎంసీలు కాగా, 35.5 టీఎంసీలకు చేరుకుంది. పులిచింతలకు గురువారం ఉదయానికి ఇన్ ఫ్లో 2,45,682 క్యూసెక్కులుగా ఉండగా, అంతే మొత్తం దిగువకు విడుదల చేస్తున్నారు. పులిచింతల నుండి కృష్ణమ్మ ప్రకాశం బ్యారేజీకి పరుగులు పెడుతోంది. భారీగా నీటిని విడుదల చేయడంతో కృష్ణా పరీవాహక ప్రాంతాల వారిని అధికారులు అప్రమత్తం చేశారు. పులిచింతల నుండి ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద నీరు చేరుతోంది. ప్రకాశం బ్యారేజీకి ఇన్ ఫ్లో ..2,67,111 క్యూసెక్కులు ఉండగా, కాలువలకు 13,991 క్యూసెక్కుల నీటిని ఇస్తున్నారు. ఇక బ్యారేజీ 60 గేట్లు అరు అడుగుల మేర, పది గేట్లు అయిదు అడుగుల మేర ఎత్తి .. 2,53,120 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను, కృష్ణానదీ పరీవాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. పంట్లు, నాటు పడవలతో నదిలో ప్రయాణించవద్దని, వరద నీటిలో ఈతకు వెళ్లడం, చేపలు పట్టడం లాంటివి చేయరాదని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ సూచించారు.

# లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లు..

## కేంద్రం V/s విపక్షాలు



న్యూఢిల్లీ: బిల్లును సమర్థించుకున్న రిజిజు.. మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వాలు వక్ఫ్ చట్టంలోని సమస్యలను పరిష్కరించలేకపోయినందున తమ ప్రభుత్వం సవరణలు తీసుకురావాల్సి వచ్చిందన్నారు. 'మీకు చేతకాకపోవడంతో ఈ సవరణలు తీసుకురావాల్సి వచ్చింది. మేం ఎన్నికైన ప్రజాప్రతినిధులం, ఈ బిల్లుకు మద్దతివ్వండి, కోట్లాది మంది ప్రజల మన్ననలు పొందుతారు.. కొందరు వక్ఫ్ బోర్డులను కబ్జా చేశారు. సామాన్య ముస్లింలకు న్యాయం చేసేందుకు ఈ బిల్లు తీసుకొచ్చాం. రాష్ట్ర వక్ఫ్ బోర్డులు మాఫియాగా మారాయని చాలామంది ప్రతిపక్ష నాయకులు నన్ను వ్యక్తిగతంగా కలిసి చెప్పారు. నేను వారి పేర్లను బహిరంగంగా చెప్పి వారి రాజకీయ జీవితాన్ని నాశనం చేయలేను' అని రిజిజు తెలిపారు.

ఇది రాజ్యాంగ విరుద్ధ బిల్లు: కాంగ్రెస్

ఇది క్రూరమైన బిల్లు అని, రాజ్యాంగంపై దాడి చేయడమేనని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ వ్యాఖ్యానించారు. కేంద్రం మత స్వేచ్ఛను ఉల్లంఘిస్తోందని మండిపడ్డారు. వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులను నియమించాలనే నిబంధనను ఆయన వ్యతిరేకించారు.

ముస్లింల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలి: వైఎస్సార్‌సీపీ

ఈ బిల్లును వైఎస్సార్‌సీపీ వ్యతిరేకించింది. బిల్లును సభలో ప్రవేశపెట్టే ముందు ముస్లింల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని ఎంపీ మిథున్ రెడ్డి కోరారు. ఇక, ఈ బిల్లును వైఎస్సార్‌సీపీ, టీఎంసీ, ఎస్పీ, కాంగ్రెస్, మజ్లిస్, కమ్యూనిస్ట్ పార్టీలు వ్యతిరేకించాయి. అలాగే, టీడీపీ, జేడీయూ, అన్నాడీఎంకే పార్టీలు ఈ బిల్లుకు మద్దతు తెలిపాయి.

రాజకీయ కుట్రతోనే సవరణ బిల్లు: ఎస్పీ

రాజ్యంగ స్ఫూర్తిని దెబ్బతీసేందుకు కేంద్రం కుట్ర చేస్తోందని సమాజ్‌వాదీ పార్టీ విమర్శలు గుప్పించింది. రాజకీయ కోణంలో భాగంగా ఈ బిల్లును కేంద్రం ప్రవేశపెట్టినట్లు ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ మండిపడ్డారు. ఎన్నికల ద్వారా ప్రజాస్వామ్య ప్రక్రియ కొనసాగుతున్నప్పుడు.. బోర్డులో సభ్యులను ఎందుకు నామినేట్ చేయాలని ప్రశ్నించారు. ఏ మత సంస్థలలోనూ తమ కమ్యూనిటీకి చెందని వ్యక్తులు భాగస్వామ్యంగా ఉండరని, వక్ఫ్ సంస్థల్లో ముస్లిమేతరులను చేర్చడంలో ప్రయోజనం ఏంటని ప్రశ్నించారు. అంతకముందు వక్ఫ్ బోర్డులకు చెందిన భూములను సవరణల ముసుగులో విక్రయించాలని బీజేపీ భావిస్తోందని అఖిలేష్ యాదవ్ ఆరోపించారు. 'వక్ఫ్ బోర్డ్ సవరణలన్నీ కేవలం ఒక సాకు మాత్రమే. రక్షణ, రైల్వే, నాజుల్ భూముల మాదిరి వక్ఫ్ భూములను విక్రయించడమే కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది' అంటూ ట్విటర్‌లో పేర్కొన్నారు.

### స్టాండింగ్ కమిటీకి పంపాలి: ఎన్సీపీ

బిల్లును సభకు తీసుకురావడానికి ముందు ప్రభుత్వం సమగ్ర సంప్రదింపులు జరపలేదని ఎన్సీపీ(శరద్ పవార్) ఎంపీ సుప్రియా సూలే అన్నారు. విస్తృత సంప్రదింపుల కోసం ఈ బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపాలని డిమాండ్ చేశారు. ఇత ఉన్నపళంగా కేంద్రం ఈ బిల్లు తీసుకురావడానికి వక్ఫ్ బోర్డులో అకస్మాత్తుగా ఏమి జరిగింది అని ప్రశ్నించారు. ఇది మైనారిటీ వర్గానికి వ్యతిరేకమని డీఎంకే ఎంపీ కనిమొళి విమర్శించారు. హిందూ దేవాలయాలను నిర్వహించడం క్రిస్టియన్, ముస్లింలకు సాధ్యమవుతుందా? అని ప్రశ్నించారు. ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్‌కు చెందిన మహమ్మద్ బషీర్, సిపిఎంకు చెందిన కె రాధాక్రిష్ణ కూడా ఈ బిల్లును వ్యతిరేకించారు

### మత స్వేచ్ఛకు భంగం: ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ..

వక్ఫ్ బిల్లుతో మత స్వేచ్ఛకు భంగం కలుగుతుంది. వక్ఫ్ సవరణ బిల్లు ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తుంది. న్యాయవ్యవస్థ స్వతంత్రతకు, అధికారాల విభజనకు విఘాతం కలిగిస్తుంది. వక్ఫ్ ఆస్తులు మతపరమైన కార్యక్రమాల నిర్వహణ కోసం ఉన్నాయి. ఆర్టికల్-25కి భంగం కలిగేలా ఈ బిల్లు ఉంది. అల్లా పేరు మీద ఆస్తిని విరాళంగా ఇచ్చే అవకాశం లేకుండా చేశారు. దర్గా, మసీదుల ఆస్తులను లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు

కాగా వక్ఫ్ చట్ట సవరణ బిల్లును కేంద్రం ప్రవేశపెట్టింది. ఆ చట్టంలో కీలక మార్పులు తెచ్చే దిశగా కేంద్రమంత్రి కిరణ్ రిజిజు దీనిని తీసుకువచ్చారు. ఈ బిల్లుకు టీడీపీ, జేడీయూ, అన్నాడీఎంకే మద్దతు తెలిపాయి. బిల్లుపై విపక్షాలు అభ్యంతరం తెలిపాయి రాష్ట్ర వక్ఫ్ బోర్డుల అధికారులు, వక్ఫ్ ఆస్తుల రిజిస్ట్రేషన్, సర్వే, ఆక్రమణలు తొలగింపుకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడడమే ఈ చట్టం లక్ష్యం. 1995 వక్ఫ్ చట్టంలోని 44 సెక్షన్లను సవరించాలని కోరుతూ కేంద్రం ఈ బిల్లును ప్రతిపాదించింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్ బోర్డులలో ఇద్దరు మహిళలు తప్పనిసరిగా ఉండాలని, వక్ఫ్ బోర్డు ద్వారా వచ్చే డబ్బును ప్రభుత్వం సూచించిన పద్ధతిలో వితంతువులు, విడాకులు తీసుకున్నవారు, అనాథల సంక్షేమానికి ఉపయోగించాలని బిల్లు ప్రతిపాదిస్తుంది. మహిళల వారసత్వ సంపదకు రక్షణ కల్పించాలన్నది మరో కీలక ప్రతిపాదన. అంతేగాక వక్ఫ్ సంస్థల్లో ముస్లిమేతర సభ్యులను చేర్చాలనే నిబంధన ప్రతిపాదిత చట్టంలో వివాదాస్పద అంశంగా మారింది.

# భారత్‌ను వీడిన షేక్ హసీనా టీమ్.. గుర్తు తెలియని ప్రదేశానికి పయనం



న్యూఢిల్లీ: బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలు హింసాత్మకంగా షేక్ హసీనా ప్రధాని పీఠం నుంచి దిగిపోవడమే గాక.. దేశాన్ని వీడిన సంగతి తెలిసిందే. హసీనా, ఆమె సోదరితోపాటు ఆమె టీం మొత్తం ప్రస్తుతం భారతలోనే ఉన్నారు. యూపీలోని హిండన్ ఎయిర్‌బేస్‌లో ఆశ్రయం పొందుతున్నారు. అయితే ఇక్కడి నుంచి ఆమె లండన్ వెళ్లాలని భావించారు. యూకేలో రాజకీయ శరణార్థిగా వెళ్లాలనుకున్నారు. అయితే అందుకు ఆమె చేసిన ప్రయత్నాలు ఇంకా ఫలించడం లేదు మరోవైపు హసీనా భవిష్యత్తు ప్రణాళికపై భారత్ తాజాగా స్పందించింది. షేక్ హసీనా బృంద సభ్యులు భారత్ నుంచి వెళ్లిపోయినట్లు విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. వారు ఎక్కడికి వెళ్లారనేది తెలియదని తెలిపారు. వారంతా తెలియని ప్రదేశానికి పయనమైనట్లు చెప్పారు. అయితే ఆమె టీమ్ సభ్యుల్లో ఎవరు వెళ్లారో, ఎవరో ఉన్నారనేదానిపై స్పష్టత లేదు. అంతేగాక హసీనా భారత్ వీడి వెళ్లే ప్లాన్‌పై తమకు ఎలాంటి అప్‌డేట్ లేదని అన్నారు.

### యూకే విదేశాంగ కార్యదర్శికి జైశంకర్ ఫోన్

అదే విధంగా బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ యూకే విదేశాంగ కార్యదర్శి డేవిడ్ లామీతో మాట్లాడినట్లు రణధీర్ జైశ్వాల్ తెలిపారు. బంగ్లాదేశ్, పశ్చిమాసియాలో జరుగుతున్న పరిణామాలపై ఇరువురు నేతలు మాట్లాడుకున్నారని అన్నారు. 'బంగ్లాదేశ్‌లో ఇప్పటికీ ఇంకా ఉద్రిక్త పరిస్థితులే కొనసాగుతున్నాయి. అక్కడ శాంతిభద్రతలు పునరుద్ధరించాలని భారత్ కోరుకుంటోంది. బంగ్లాలో భారత దౌత్య సిబ్బంది, భారత పౌరుల భద్రత విషయంలో స్థానిక అధికారులతో మన ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతోంది' అని తెలిపారు. కాగా ప్రస్తుతం భారత్‌లో ఉన్న హసీనా యూకేలో రాజకీయ ఆశ్రయం పొందుతున్నారనే ఊహాగానాల మధ్య ఈ పరిణామం వెలుగుచూసింది.

## పిచ్చికుక్క దాడిలో ఇద్దరికి తీవ్రమైన గాయాలు



టేకులపల్లి మన (గౌతమ్ న్యూస్): సులానగర్ గ్రామపంచాయతీ పరిధిలో పిచ్చికుక్కలు మరియు కోతులు స్వైరవిహారం చేస్తున్నాయి నిన్న రాత్రి కాలే వంశీ కుమార్ సూర్య పల్లి వెంకటయ్య పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి గాయపరిచిన వ్యక్తిని కాపాడు కొరకు గ్రామ ప్రజలు వెళితే వారిపై కూడా రావడం జరిగింది ఈ దాడిలో కొంతమంది ప్రమాదం నుండి వారిని వారిని కాపాడుకోవడానికి చాలా తం టలు పడాల్సి వచ్చింది పిచ్చికుక్క దాడిలో గ్రామంలో భయభ్రాంతులకు గురవుతున్నారు ఇటీవల వీధి కుక్కలు అనేకమార్లు జంతువు పైన మరియు మనుషుల పైన దాడి చేసిన సంఘటనలు తెలిసిందే చిన్నపిల్లలు మరియు స్త్రీలు బయటికి రావాలంటే చేతిలో కర్ర సహాయంతో రావాల్సిన పరిస్థితి ఏర్పడింది ఒకవైపు కోతులు మరొకవైపు కుక్కలు దాడులతో ఎటు తోచని స్థితిలో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు ఇప్పటికైనా గ్రామపంచాయతీ సిబ్బంది అధికారులు గుర్తించి వీధి కుక్కల నుండి మరియు కోతులు నుండి రక్షణ కల్పించ వలసిందిగా గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.



## రోడ్డు మరమ్మత్తులు





మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): కోరుట్ల నియోజకవర్గము కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ జువ్వాడి నర్సింగ రావు మరియు మెటుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ జెట్టి లింగం ఆధ్వర్యంలో మెటుపల్లి పట్టణములోని 7వ వార్డు వెల్లుల్ల రోడ్ కూరగాయల మార్కెట్ వేంకటేశ్వర దేవాలయము ముందు రోడ్డు ను మరమ్మత్తులు చేయడం జరిగింది. మురికి కాలువకు పైప్ లైన్ మరియు జెసిబి ద్వారా మరమ్మత్తులు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ అధికారి కమీషనర్ మోహన్, ముజీఫ్, వార్డ్ ఇంచార్జ్ జాకీర్, జాజాల రాజగోపాల్, యెల్లేశ్వర్, ఖయుమ్, గౌస్ మరియు వార్డు సభ్యులు పాల్గొనారు.

## మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం





మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వార్డులలో వర్షపు నీరు ఆగిన ఖాళీ ప్లాట్ లలో గంబుషియా చేపలను వేయడం జరిగింది దోమల పెరుగుదలను నివారించడానికి నిలిచిపోయిన నీటి కొలనులలో ఆయిల్ బాల్స్ వేయడం జరిగింది వైద్యశాఖ అధికారులతో కలిసి ఫీవర్ సర్వే నిర్వహించడం జరిగింది ఆంటీ లార్వా కెమికల్స్ టేమోపాస్ స్ప్రే చేయించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్ కౌన్సిలర్ మొరపు గంగాధర్ ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నిజాం అశోక్ నరేష్ ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు ఆర్పీలు వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు

## స్వచ్ఛ ధనం పచ్చదనం కుంటల్ల గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ మరియు పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో బ్లీచింగ్







టేకులపల్లి(గౌతమ్ న్యూస్): టేకులపల్లి: స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు కుంటల్ల గ్రామ పంచాయతీ సిబ్బంది స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీ గణేష్ గాంధీ మరియు గ్రామ కార్యదర్శి రాము గారి ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బందితో వార్డుల వారీగా బ్లీచింగ్ చల్లించడం జరిగింది అదేవిధంగా రోడ్ల పక్కన నీరు నిలవ ఉండే స్థలాన్ని గుర్తించి ఆ నీటిని తొలగించడం అంగన్వాడి సెంటర్లు పాఠశాలలు శుభ్రపరిచారు వర్షం కాలం వల్ల దోమల వల్ల జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున సిబ్బంది శుభ్రపరచి చెత్తను తొలగించారు



## కొమురంభీమ్ నగర్ లో వైద్య శిభిరం....డాక్టర్ సూచరిత



ఏటూరునాగారం(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: వానాకాలం వచ్చిందంటే జ్వరాలు ఎక్కువగా వస్తాయి,దోమల పెరుగుదల వలనమలేరియా,డెంగ్యూ,టైఫాయిడ్ లాంటి భయంకరమైన జ్వరాలు వ్యాపిస్తున్నాయని జాగ్రత్త ఉండాలని సూచిస్తూ ముందస్తు జాగ్రత్తగా డాక్టర్ సూచరిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.జ్వర లక్షణాలు ఉన్న వారిని గుర్తించి తగు మందులు అందించారు.అనంతరం 24 ఇళ్లల్లో ఇంటింటికి ఫివర్ సర్వే చేయగా జ్వర లక్షణాలు ఉన్న వారి రక్త నమూనాలను గుర్తించారు,కావాల్సిన మందులు అందించారు.అలాగే దోమల నివారణ, పరి శుభ్రంగా ఉండే విధానాలను సూచించారు. అనంతరం అంగన్వాడీ సెంటర్ ని సందర్శించి గర్భిణీ స్త్రీలు,బాలింతలకు తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎమ్ సులోచన, ఆశ వెంకటలక్ష్మి ఉన్నారు.

# జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో పర్యటించిన జాతీయ పౌష్టికాహార సంస్థ ప్రతినిధి బృందం

### ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి. రాహుల్ వెల్లడి.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్(ఎన్ ఐ ఎన్) హైదరాబాద్ బృందం సభ్యులు గిరిజన గ్రామాలలో రక్తహీనత తక్కువ ఉన్న గర్భిణీ మహిళలు మరియు చిన్నారుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించడం చాలా సంతోషకరమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం లోని లక్ష్మీదేవి పల్లి మండలం లోని గట్టు మల్ల గ్రామంలో తల్లి పాల ప్రాముఖ్యత, తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో అలాగే చిన్నారులకు రక్తహీనత తక్కువ ఉన్నవారికి అందించవలసిన న్యూట్రిషన్ ఫుడ్ గురించి ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మారుమూల ఆదివాసి గిరిజన 8 మండలాలలో ఎన్ ఐ ఎన్ (నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్/జాతీయ పౌష్టికాహార సంస్థ) హెచ్ ఓ డి డాక్టర్ సైవల్య పెర్నండేజ్, శ్రీదేవి న్యూట్రిషన్ కోఆర్డినేటర్ సమన్వయముతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన తెలుపుతూ మహిళను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, బిడ్డ పుట్టిన మొదటి గంట లో తల్లి పసుపు రంగులోని చిక్కటి పాలు ( ముర్రుపాలు ) బిడ్డకు అమృతం లాంటిదని,తల్లి పాలు సంపూర్ణ ఆహారం అని అన్నారు. వీటిలో బిడ్డకు అవసరమైన అన్ని పోషకాలు ఉంటాయనీ, అలాగే వ్యాధి నిరోధక శక్తి కలుగుతుందని అన్నారు. బిడ్డకు మొదటి 6 నెలలు తల్లి పాలే సంపూర్ణ ఆహారమన్నారు. 6 నెలలు దాటిన తరువాత తల్లి పాలతోపాటు అనుబంధ ఆహారం కూడా ఇస్తారని తెలిపారు. తల్లిపాలు శిశువును న్యుమోనియా, అతిసార వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి కాపాడతాయని ఆయన అన్నారు. పిల్లల మేధస్సు ను మెరుగుపరచడంలో తల్లి పాలు సహాయపడతాయన్నారు. ముఖ్యంగా గర్భిణి స్త్రీ లకు, బాలింతలకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తున్నారని ఆయన అన్నారు. గర్భిణీలకు, చిన్నారులకు అందించవలసిన ఆహారంతో పాటు చిన్నారులకు వచ్చే సికిల్ సెల్ అనేమియా వ్యాధి గురించి కూడా గిరిజనులకు అవగాహన కల్పించాలని బృందం సభ్యులకు తెలిపారు. అనంతరం సేంద్రీయ ఎరువులతో ఇంటి ఆవరణలో వివిధ రకాల పండ్ల తోటలు మరియు ఆకుకూరలు పండిస్తున్న ఇంటి యజమానులకు అభినందించి, ఇవేకాక పంట పొలాలలో చేపలు చెరువు లాంటి నిర్మాణాలు తక్కువ పెట్టుబడి తో ఏర్పాటు చేసుకొని అధిక లాభాలు పొందాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐఎన్ ఎన్జీవో బృందం సభ్యులు డాక్టర్ కపిల్ శర్మ, డాక్టర్ అర్చన, అదిరా, సౌదీ గంగ మరియు నేహన తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారిన జాతీయ ప్రధాన రహదారిపై,గుంతలు పూడ్చిన ఏటూరు నాగారం పోలీసులు ఎస్సై తాజుద్దీన్.

## శభాష్ ఏటూరునాగారం పోలీస్





ఏటూరు నాగారం(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ఏటూరు నాగారం 163 వ జాతీయ ప్రధాన రహదారి చిన్న బోయినపల్లి తాడ్వాయి మార్గం మధ్యలో రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. రోడ్డుపై గుంతలలో వర్షపు నీరు నిలవడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని తెలుసుకున్న గురువారం ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఏటూరు నాగారం ఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్, ఆదేశాల మేరకు, సీఐ అనుముల శ్రీనివాస్ సూచనల ప్రకారం గత రెండు రోజుల క్రితం చిన్న బోయినపల్లి వద్ద రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశంలోఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో రోడ్డుపై ప్రమాదకరంగా మారిన గుంతలను పూడ్చి వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాదారులు అజాగ్రత్తగా వాహనాలు డ్రైవింగ్ చేస్తూ. మద్యం సేవించి అతివేగంగా ప్రమాదకరంగా వాహనాలు నడుపుతూ. రోడ్లపై ప్రమాదకరంగా ఏర్పడిన గుంతలలో వర్షం నీరు నిలిచి ముందస్తుగా గుంతలను డ్రైవర్లు గమనించకుండా ప్రయాణించడంతో. రోడ్డు ప్రమాదాలుజరుగుతున్నాయని, ట్రాఫిక్ నియమ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల సంఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయి ప్రజలు కూడా ఇప్పుడు మరింత అజాగ్రత్తగా మారారు. చాలామంది ట్రాఫిక్ రూల్స్ పాటించడం లేదు. అన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించని వారిపైచర్యలుతీసుకుంటామని హెచ్చరించారు.రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు భౌతిక నష్టంతోపాటు ప్రాణ నష్టం కూడా కలుగుతుంది. మీరు ఏ రకమైన రవాణా వ్యవస్థకు చెందిన వారైనా, ప్రజలు రోడ్డుపై వెళ్లేటప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలినీ. అన్నారు . డ్రైవర్ లు మద్యం మత్తులో ఉన్నట్లు ఐతే డ్రైవర్ ల ను అదుపులోకి తీసుకుని చట్ట ప్రకారంచర్యలుతీసుకుంటామని తెలిపారు.జీవితాలు ఎంత విలువైనవో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న సంఘటనలు చూసి, అర్థం చేసుకోవాలి అన్నారు. మనమందరం రోడ్డు మీద, కాలినడకన లేదా పట్టింపులేనికారులోఉన్నప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ మరణాల రేటు తగ్గాలంటే రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి, రోడ్డు ప్రమాదాల్లో ఏటా వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. పిల్లలకు ట్రాఫిక్ నిబంధనల గురించి చిన్నప్పటి నుంచే నేర్పించాలి. జీవితం యొక్క విలువను మరియు దానిని ఎలా కాపాడుకోవాలో వారికి నేర్పించాలిఅన్నారు. అంతేగాక, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వ్యక్తుల కోసం ప్రభుత్వం మరింత కఠినమైన చట్టాలను ఆమోదించాలి. లింగంతో సంబంధం లేకుండా ఈ చట్టాలను ఉల్లంఘించినట్లు తేలినప్పుడు అట్టి వ్యక్తులకు భారీగా జరిమానా విధించి లేదా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అదేవిధంగా, డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్‌లను ఉపయోగించకుండా తల్లిదండ్రులు చిన్నవారికి ఆదర్శంగా ఉండాలి. అలాగే ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు హెల్మెట్‌లు, సీటు బెల్టులు తప్పనిసరిగా ధరించాలి. హెల్మెట్, సీటు బెల్ట్ ధరించకపోవడం, అతివేగంగా నడపడం వల్లే ప్రమాదాలు హెల్మెట్,సీటుబెల్టధరించకపోవడం, అతివేగంగా నడపడం వల్లే ప్రమాదాలుజరుగుతున్నాయనిఅన్నారు. వాహనదారులు, పాదచారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. వాహనాల సంఖ్యతో పాటు పెరుగుతున్న జనాభా కారణంగా ప్రాణనష్టం జరుగుతోంది అన్నారు.





## ప్రభుత్వ పాఠశాలల్లో విద్య వాలంటీర్లను నియమించాలి

### రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): 2007వ సంవత్సరంలో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తీరుస్తూ ఆయన చేపట్టిన విద్యా వాలంటీర్ల నియామకం ఎంతోమంది నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపిందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుప్రీంకోర్టు అడ్వకేట్ కొమిరెడ్డి కరంచంద్ తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం మెట్పల్లిలోని స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యమిస్తున్న తరుణంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల లో విద్యా వాలంటీర్లు నియమించి నిరుద్యోగులను ఆదుకోవాలని కోరారు. గతంలో ప్రభుత్వం ఖాళీగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్య వాలంటీర్ల కొరకు మండలాల వారీగా నోటిఫికేషన్లు జారీ చేసి, రిక్రూట్మెంట్లు జరిపేదని తెలిపారు. దీని ద్వారా నిరుద్యోగులకు ఉపాధితో పాటు విద్యార్థుల విద్యా బోధనకు నష్టం లేకుండా జరిగిందని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం డీఎస్సీ పరీక్షలు నిర్వహించకపోగా విద్యా వాలంటీర్ల నియామక ప్రక్రియ సైతం నిలిపివేయడంతో ఎంతోమంది నిరుద్యోగులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం ఆరంభంలో విద్యార్థుల సంఖ్య పెంపు కోసం ప్రభుత్వం బడిబాట నిర్వహించిందని, దీంతో గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య బాగా పెరిగిందని అన్నారు. వీరి సంఖ్యకు అనుగుణంగా పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేరని, అదేవిధంగా ఉపాధ్యాయ, ఉద్యోగ విరమణ, లాంగ్ లీవ్ లాంటి ఇతర కారణాలతో ఉపాధ్యాయ ఖాళీలు ఏర్పడుతూనే ఉంటాయని, వాటిలో విద్యా వాలంటీర్ల నియామకం సత్వరమే పూర్తి చేసి విద్యార్థుల విద్యా బోధనకు నష్టం జరగకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## చనిపోయిన కుటుంబం కు 1,07800/- రూపాయలు అందించిన పోస్టల్ డిపార్ట్మెంట్

### ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి:- ములుగు పోస్టల్ ఇన్స్పెక్టర్ దయానంద్.



ఏటూరునాగారం (గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ఏటూరునాగారం మండలం ఐలాపూర్ గ్రామం కు చెందిన పీరీల సమయ్య పోస్ట్ ఆఫీస్ లో రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ లక్ష రూపాయల పాలసి, సంవత్సరం కు 4000 రూపాయలు చొప్పున కట్టుకున్నారు. కట్టిన కొద్దీ రోజులోనే పాము కాటుతో సమ్మయ్య మరణించటం జరిగింది. తాను కట్టుకున్న పాలసీని క్లెయిమ్ చేయగా అతనికి 1,07800/- రూపాయలు వచ్చినవి. అట్టి రూపాయలను నామినగా ఉన్న సమ్మయ్య భార్య శ్యామల కు ఈ రోజు లిములుగు పోస్టల్ ఇన్స్పెక్టర్ దయానంద్ ఆదేశానుసారంఏటూరునాగారం సబ్ పోస్ట్ మాస్టర్ కౌశిక్ గ ఏటూరునాగారం పోస్ట్ ఆఫీస్ లో అందించటం జరిగింది. ఈ కార్యక్రమం లో సబ్ పోస్ట్ మాస్టర్ కౌశిక్, మెయిల్ ఓవర్సిల్ చంద్రకాంత్, గోపి, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ లు బాబు, కొట్టె పాపారావ్, సయ్యద్ వహీద్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో రిటైర్డ్ అయిన కార్మికులకు పెన్షన్ పెరగాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి తో భేటీ అయిన కూనంనేని కి అభినందనలు

### సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కొత్తగూడెం అధ్యక్ష కార్యదర్శులు మాతాంగి లింగయ్య ఏ.లక్ష్మీనారాయణ.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : సింగరేణిలో రిటైర్డ్ అయిన కార్మికులకు పెన్షన్ పెరగాలని రాష్ట్రఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో మాట్లాడిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కి సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారూ సింగరేణిలో రిటైర్డ్ అయిన కార్మికుల కోసం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) గౌరవాధ్యక్షులైన కూనంనేని సాంబశివరావు పైన అనేకమైన ఆశలు పెట్టుకొని ఉన్నారు ఇప్పటివరకు యూనియన్ కొమురయ్య ఏర్పాటుచేసిన పెన్షన్ అంతే ఉండడం తప్ప ఇంతవరకు పెరగలేదు గత పెన్షన్ వచ్చిన నాటి నుండి అందరికీ పెన్షన్ పెరిగిన గాని సింగరేణి కార్మికులకు పెరగటం లేదు దాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వంతో కేంద్ర ప్రభుత్వం తోని కొట్లాడి ఈ యొక్క పెన్షన్ పెంచడానికి యూనియన్ కొమురయ్య ఏర్పాటుచేసిన పెన్షన్ నీ పెరగడానికి కూనంనేని కృషి చేస్తారని ఎంతో ఆశలతో రిటైర్డ్ అయిన కార్మికులు ఆశాభావంతో అనుకుంటున్నారు కావున వీరి ఆశలు మన కొత్తగూడెం ఎమ్మెల్యే నెరవేర్చగలరని ఎంతో నమ్మకంతో ఈ రాబోయే కాలంలో సింగరేణి కార్మికులకు ఒక ఆశాజ్యోతి గా నిలబడతారని కోరుచు అందరూ విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపిన సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కొత్తగూడెం అధ్యక్షులు మాతంగి లింగయ్య, ప్రధాన కార్యదర్శి అన్నెం లక్ష్మీనారాయణ.

## టేకులపల్లి నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక....




టేకులపల్లి (గౌతమ్ న్యూస్): టేకులపల్లి మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. టేకులపల్లి మండలంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో మండలంలో పనిచేస్తున్న పత్రికా విలేకరుల సర్వ సభ్య సమావేశం గురువారం నిర్వహించారు. సమావేశంలో మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీని సభ్యులని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుర్రం శ్రీనివాస్ (ఆంధ్రజ్యోతి ), ప్రధాన కార్యదర్శి గా బానోత్ దస్రు (సూర్య), గౌరవ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాసచారి (నవభూమి),ఉపాధ్యక్షుడిగా ఎం.డి పాషా (సాక్షి), సహాయ కార్యదర్శులు రాయల ప్రశాంత్ (దిశ), సుగ్గాల గోపి (మన తెలంగాణ), కోశాధికారి గంగారపు శేషయ్య (నమస్తే తెలంగాణ), ప్రెస్ క్లబ్ ఇంచార్జ్ తౌడోజు సందీప్ కుమార్ (ముద్ర) ,ముఖ్య సలహాదారుడు అర్వ పాపారావు (జనం సాక్షి), ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా తోటకూరి శ్రవణ్ (ఈనాడు )గుగులోత్ కృష్ణ (మెట్రో న్యూస్), బోడ సూర్య (ఆంధ్రప్రభ), చిర్రా సర్వేష్ (ప్రజా ప్రతిభ), కే. రాము (సిటీ కేబుల్), మాలోత్ వినోద్ (మనం), గుడిపూడి నరేష్ (ప్రజా దర్బార్ ), రాధాకృష్ణ (నవ తెలంగాణ),ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ... అందరం సమిష్టిగా కలిసిమెలసి ప్రెస్ క్లబ్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తమవంతు కృషి చేస్తామని అన్నారు.

## ఏజెన్సీ గ్రామాల్లో ఇంటింటికి ఫీవర్ సర్వే,ఆరోగ్య శిబిరం






ఏటూరునాగారం(తుపాకులగూడెం)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా కన్నాయిగూడెం మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో తుపాకులగూడెంగ్రామపంచాయతీ పరిధిలోని గుట్టల గంగారం గుత్తి కోయ హ్యాబిటిషన్లో భాగంగా ఇంటింటికి ఫీవర్ సర్వే, వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. జ్వరంతో బాధపడుతున్న వారి రక్త నమూనాలు స్వీకరించి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, పరీక్షలు చేసి వారికి తగు సూచనలను మరియు మందులను ఇవ్వడం జరిగింది. అలాగే ప్రజలకు విష జ్వరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు పరిశుభ్రత విధానాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలోనే భాగంగా తుపాకులగూడెం హాస్టల్లో మెడికల్ క్యాంపు నిర్వహించి ఫీవర్ సర్వే చేయడం చేశారు. జ్వరంతో బాధపడుతున్న విద్యార్థులకు మందులు ఇవ్వడం అందించి హ్యాండ్ వాష్ టెక్నిక్స్ పరిసరాల పరిశుభ్రత విష జరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అభినవ్, ఎం సి హెచ్ అండ్ఎపిడమిక్టీంకన్నాయిగూడెం, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఏఎన్ఎం సబిత, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రకృతి హరిత దీక్షకు 1500 రోజులు
## మొక్కల రాజశేఖర్ ను అభినందించిన

### జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : ప్రపంచ పర్యావరణ పరిరక్షణ కొరకు ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టిన కొట్టూరు. నుర్వి రాజశేఖర్ అలియాస్ మొక్కల రాజశేఖర్ ప్రజల్లో చైతన్యం తీసుకొస్తూ తను మొక్కలు నాటుతూ ఇతరుల చేత కూడా వారు శ్రీకారం చుట్టిన వినూత్న కార్యక్రమాల ద్వారా మొక్కలు నాటి స్తున్నారు, వారు శ్రీకారం చుట్టిన ప్రకృతి హరిత దీక్షకు ఈరోజు 1500 రోజున న్ జి ఓ కాలని కొత్తగూడెంలో మా సమక్షంలో మారేడు ఉసిరి నందివర్ధనం,జామ మొక్కలు నాటి మాతో కూడా మొక్కలు నాటించి నారు, క్రితంలో 2016 వ సంవత్సరంలో ప్లాస్టిక్ బొకేలు వద్దు పచ్చని మొక్కలే ముద్దు అనే నినాదానికి శ్రీకారం చుట్టి అతిధుల వద్దకు వెళ్లినప్పుడు బొకేలు బదులు పచ్చని మొక్కలు ఇవ్వాలని ఈ యొక్క మంచి కార్యక్రమాన్ని వీరు శ్రీకారం చుట్టారు ఈ కార్యక్రమం ద్వారా ఎందరో స్ఫూర్తిగా తీసుకొని బొకేలు బదులు మొక్కలు ఇస్తున్నారు అని మరియు 1 జూలై 2020వ సంవత్సరం నుండి క్రమం తప్పకుండా ప్రతిరోజు ఏదైనా ఒక మొక్కని నాటు తున్న వీరు శ్రీకారం చుట్టిన ప్రకృతి హరిత దీక్షను ఎందరో తీసుకొని మొక్కలు నాటు తున్నారు అని, నేను కూడా ఈ దీక్షను తీసుకొని 182 రోజులు సుమారు 1550 మొక్కలు నాటి పంచి నాను అని ముఖ్య అతిథులుగా పాల్గొన్న సంగం వెంకట పుల్లయ్య మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మహబూబాబాద్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, అసోసియేషన్ ఆఫ్ ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంట్ టెక్నికల్ ఆఫీసర్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా సత్రాజి ఆలీ ఫారెస్ట్ డి ఆర్ ఓ, శ్రీరాములు రిటైర్డ్ ఫారెస్ట్ మేనేజర్ పాల్గొనీ మొక్కల రాజశేఖర్ ను అభినందించారు.

## పెగళ్ల పాడు లోని నూతన పంచాయతీ భవనాన్ని
### ప్రారంభించిన ఎమ్మెల్యే



టేకులపల్లి మన(గౌతమ్ న్యూస్): టేకులపల్లి మండలం పెగళ్లపాడు నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం



కనకయ్య ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజల పార్టీ అని నిత్య ప్రజలకు అందుబాటులో ఉండే పార్టీ అని రైతులకు ఈ మధ్య కాలంలో రెండు లక్షల రుణమాఫీ ప్రకటించిందని వారు గుర్తు చేశారు. పంచాయితీ భవన నిర్మాణానికి తమ సొంత భూమిని కేటాయించిన లక్కినేని కుటుంబాన్ని ఎమ్మెల్యే అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ , లక్కినేని సురేందర్ ,మండల ప్రెసిడెంట్ దేవా నాయక్ ,సొసైటీ డైరెక్టర్ లక్కినేని శ్యామ్ , మాజీ సర్పంచ్ రమాదేవి ,మాజీ ఎంపీటీసీ సరోజినీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

### రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం గడువు
## ఈనెల 12 వరకు పొడిగింపు

#### సింగరేణి చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): సింగరేణి భవన్ : రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం గడువు ఈ నెల 12 వరకు పొడిగింపు సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ వెల్లడి సింగరేణి భవన్, ఆగస్టు 8, 2024 సింగరేణి కాలరీస్ సామాజిక బాధ్యతతో చేపట్టిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం గడువును ఈ నెల 12 తేదీ వరకు పొడిగించినట్లు సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ గురువారం ఒక ప్రకటన ఇందులో తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన యువత సివిల్స్ ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణత సాధిస్తే సింగరేణి తరఫున రూ.లక్ష ఆర్థిక సహాయం అందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చేతుల మీదుగా గత నెల 20వ తేదీన ఈ పథకం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పథకంలో దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 6వ తేదీ వరకు గడువు విధించడం జరిగింది. అయితే గడువు పొడగించాల్సిందిగా అభ్యర్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఈ నెల 12 వ తేదీకు పెంచినట్లు ఆయన తెలిపారు. అర్హులైన అభ్యర్థులు సింగరేణి వెబ్సైట్ scclmines.com ను సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్ ఉన్న వ్యక్తులు సత్ప్రవర్తనతో మెలగాలి

### కొత్తగూడెం టూటౌన్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన కౌన్సిలింగ్లో డిఎస్పీ రెహమాన్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా శాంతియుత వాతావరణంలో నిర్వహించే లక్ష్యంతో,ప్రజాశాంతికి భంగం కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సస్పెక్ట్స్ మరియు రౌడీషీటర్స్ కు కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ రౌడీషీటర్స్,సస్పెక్ట్స్ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లు తమ దృష్టికి వస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలకు ఇబ్బందులు కలిగేలా ప్రవర్తిస్తూ,ప్రజాశాంతికి భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదని తెలిపారు.ప్రవర్తన మార్చుకోకుండా ఎవరైనా శాంతి భద్రతలకు భంగం వాటిల్లేలా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉన్నతాధికారుల ఆదేశాలతో పీడీయాక్టులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.నియమ నిబంధనలను పాటిస్తూ సత్ప్రవర్తనతో మెలుగుతున్న వారిపై ఉన్నతాధికారుల షీట్స్ ను తొలగించే విధంగా ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం టూ టౌన్ సిఐ రమేష్ మరియు సిబ్బంది రాజా, మహేష్, వీరు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి లో పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్స్-సీసీ కెమెరాలు!!

### ప్రాణాలను లెక్క చేయని ట్రాఫిక్ పోలీసులు!!
### వనపర్తి లో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి!!
### ట్రాఫిక్ పోలీస్ అధికారి పై విచారణ చేయాలి!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా లోని అతిపెద్ద జిల్లాగా అవతరించిన వనపర్తి జిల్లాకు పేరు ప్రతిష్టలు ఉన్నాయి, విద్యాపరంగా, వ్యాపార పరంగా, రాజకీయంగా, సామాజికంగా ఎంతో అభివృద్ధి సాధిస్తూ ఆనాడే 1950 నుంచి ఇక్కడ విద్యాసంస్థలు ఆ రోజుల్లోనే నెలకొల్పిన చరిత్ర






ఉన్న సంగతి అందరికీ తెలుసు, ఈ మధ్యకాలంలో వనపర్తి జిల్లాలో నిత్యం రద్దీగా ట్రాఫిక్ రోజు రోజుకు పెరిగిపోతుంది, ఉదయం సాయంత్రం వేళలో మరీ విపరీతంగా ట్రాఫిక్ సమస్య ఉన్న నేపథ్యంలో ట్రాఫిక్ కంట్రోల్ చేయడానికి పనిచేస్తున్న వనపర్తి లో ట్రాఫిక్ పోలీసుల పరిస్థితి అధ్వానంగా ఉంది, నిత్యం ట్రాఫిక్ పోలీసులు రోడ్లపైన ప్రాణాలను చేతిలో పెట్టుకొని, బిక్కుబిక్కుమంటూ కాలం నిలదీస్తున్నారు, దుమ్ము ధూళి, చలి ,వాన , ఎండాకాలంలో కూడా నడిరోడ్డు పైన ట్రాఫిక్ నియంత్రించే కార్యక్రమంలో నిమగ్నమైన ట్రాఫిక్ పోలీసుల పట్ల ఏ ఒక్క పోలీసు ఉన్నతాధికారులు కూడా పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన ఆందోళన చెందుతున్నారు, వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారులైన రాజీవ్ చౌరస్తాలో సిగ్నల్ లైట్లు పనిచేయక నెలల తరబడి అయినప్పుడు మరమ్మతు చేయించలేక సిగ్నల్ లైట్లు లేక వాహనదారులు విచ్చలవిడిగా ప్రమాదాలకు గురవుతున్నారని ట్రాఫిక్ పోలీసులు కూడా ఈ సందర్భంలో ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తున్న వాహనదారులను కూడా ట్రాఫిక్ పోలీసులు నియంత్రిస్తున్నారు కట్టడి చేస్తూ జరిమానాలు విధిస్తున్నారు, అంతేకాక వనపర్తి లో జిల్లా ఏర్పాటు నుంచి ఇప్పటివరకు గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఆర్భాటం ఎక్కువ ప్రచారం తక్కువ, చేయవలసిన పనులు చేయకుండా పట్టించుకోకుండా పోవడం వల్లనే వనపర్తికి ఈ దౌర్భాగ్య పరిస్థితి వచ్చిందని కేవలం రోడ్డు వెడల్పు పనులు చేయడంలో ఆయన సక్సెస్ అయ్యారు , అది కూడా సంపూర్ణంగా కాలేదని విమర్శలు వస్తున్నాయి,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రోడ్డు వెడల్పు పనులు ఎందుకు ముందుకు సాగడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు, అంతేకాక దినదినానికి అభివృద్ధి చెందుతున్న వనపర్తి జిల్లా లో ప్రధానంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ తో పాటు, మహిళా పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేయాల్సిన సందర్భం ఉన్నా ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదని మహిళలు, ఆరోపిస్తున్నారు, వనపర్తి లో రాజీ చౌరస్తాలో గత కొన్ని సంవత్సరాల నుంచి మొక్కుబడిగా పెట్టిన ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయక కొన్ని నెలల సమయం అవుతున్నా కూడా పోలీసులు పట్టించుకోవడం లేదని వీటితోపాటు వనపర్తి లో ఆర్టీసీ బస్టాండ్ తో సహా దోపిడీలు దొంగతనాలను అరికట్టడానికి ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సహా సమానమని చెప్పిన పోలీసులు ఒక్క సీసీ కెమెరాలు కూడా పనిచేయకపోవడం వీటితోపాటు ప్రతి పోలీస్ స్టేషన్ లో కూడా సీసీ కెమెరాలు పనిచేయకపోవడం వల్ల ఏ క్షణంలో ఏమి జరుగుతుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొన్నది, ఈ మధ్యకాలంలో సుప్రీంకోర్టు తీర్పు మేరకు ప్రతి పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని వివిధ రాష్ట్రాల పోలీస్ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ కూడా, పోలీస్ స్టేషన్లో సీసీ



కెమెరాలు పనిచేయడం లేదు, అంతేకాక మారుమూల గ్రామాలలో మండల కేంద్రాల్లో ప్రధానంగా జిల్లా కేంద్రంలో సీసీ కెమెరాలు ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేయకపోవడం ఇది గ్పోలీసులకు సవాల్ గా మారింది, వాళ్ల పబ్బం గడుపుకోవడానికి సీసీ కెమెరాలు, సిగ్నల్ లైట్లు పనిచేయకుండా చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి, అంతేకాక వనపర్తిలో విచ్చలవిడిగా ట్రాఫిక్ త్రిబుల్ రైడింగ్, ఎలిమెంట్ లేకుండా వాహనాలు నడపడం, సెల్ ఫోన్లో మాట్లాడుతూ వాహనం నడపడం ఈ మధ్యకాలంలో ట్రాఫిక్ రూల్స్ భారీ మొత్తంలో జరిమానాలను విధించే విధంగా ఆదేశాలు జారీ చేసినా కూడా ట్రాఫిక్ పోలీసులు ఎక్కడ కూడా జరిమానాలు విధించకుండా మొక్కుబడిగా పనిచేస్తున్నారని, ప్రజల ఆరోపిస్తున్నారు, కేవలం ప్రతిరోజు ట్రాఫిక్ లో పనిచేస్తున్న కష్టజీవులు ట్రాఫిక్ పోలీసులు, కానీ ట్రాఫిక్ పోలీసుల పైన నిఘ కొరబడింది వనపర్తి లోని ప్రధానమైన ట్రాఫిక్ రహదారుల్లో రాజీవ్ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, పొట్టి శ్రీరాములు చౌరస్తా, గాంధీచౌక్, తదితర ప్రాంతాల్లో నిత్యం రద్దీగా ప్రజలు రోడ్లకు అడ్డంగా వాహనాలను నిలిపినా కూడా పోలీసులు పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి, ఈ మధ్యకాలంలో వనపర్తి లో కార్పొరేట్ గద్దలు షాపింగ్ మాల్స్, సూపర్ మార్కెట్లు, రెస్టారెంట్లు, మెడికల్ షాపులు, హొటల్స్, ఏర్పాటు చేస్తూ ఎలాంటి పార్కింగ్ చాలా లేకుండా విచ్చలవిడిగా పోలీసులకు సంబంధిత మున్సిపల్ అధికారులకు రాజకీయ నాయకులకు లక్షల రూపాయల ముడుపులు చెల్లిస్తూ ట్రాఫిక్ నియంత్రణలో ఆటంకాలు కల్పిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి, ఇది వాస్తవం కాకపోతే పోలీసులు తమ విధులకు రాజీనామా చేయాలని ప్రజెంట్ డిమాండ్ చేస్తున్నారు, మరోపక్క ట్రాఫిక్ లో నిత్యం పనిచేస్తున్న హోంగార్డులు, ట్రాఫిక్ పోలీసుల పట్ల, పై అధికారులు ట్రాఫిక్ పెద్ద బాస్ ఆడింది ఆట పాడిందే పాటగా ప్రతి హొటల్ బట్టల షాపు దగ్గర, పార్కింగ్ లేని స్థలాల దగ్గర డబ్బులు దండుకుంటున్నాను విమర్శలు వస్తున్నాయి,



చెప్పే మాటలు శ్రీరంగనీతులు చేసే పనులు దొమ్మరి పనులు అంటున్నారు, వనపర్తి ప్రజలు, ఈ విషయం పోలీసు అధికారులు వెంటనే గమనించి సంబంధిత ట్రాఫిక్ పోలీసుల పైన పెద్దరికం చలాయిస్తున్న సదర్ ట్రాఫిక్ అధికారిని తక్షణమే సస్పెండ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు, ఒకవేళ చేయకపోతే ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకునే రోజులు దగ్గరలో ఉన్నాయని వనపర్తి ప్రజలు అంటున్నారు, ట్రాఫిక్ పోలీసులతో పాటు మరికొంతమంది సివిల్ పోలీసులు వనపర్తి పోలీసుల పైన ఏ క్షణంలో అయినా కూడా పట్టుకునే సందర్భాలు కూడా ఉన్నాయని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది, ప్రభుత్వం నుంచి ప్రతి నెల 1,50,000 జీతం తీసుకుంటున్న పోలీసు ఉన్నతాధికారులు ట్రాఫిక్ పోలీసులు జీతం సరిపోక బెదిరింపులకు పాల్పడుతూ కిందిస్థాయి ట్రాఫిక్ సిబ్బందిని అమాయకులను బెదిరిస్తూ భయపెట్టిస్తున్నారని వాళ్లకు ట్రాఫిక్ లో ఎదురవుతున్న సమస్యలను పట్టించుకోకుండా నిత్యం రోడ్ల పైన విధులు బాధ్యతలు నిర్వహిస్తున్న కూడా కింది స్థాయి ట్రాఫిక్ పోలీసుల ను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అలాంటి పోలీసులను తక్షణమే సస్పెండ్ చేయాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు, ఈ విషయం పైన ప్రత్యేక కథనాలు ఆధారాలు వనపర్తి లో పార్కింగ్ లేని స్థలాల్లో ట్రాఫిక్ పోలీసు అధికారులు తీసుకుంటున్న అక్రమ మామూలు బయటికి పెట్టక తప్పదు, ఈ విషయం పైన వెంటనే సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్సై తో సహా కెరియర్ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు, వనపర్తి పోలీసులు ప్రతి పోలీస్ స్టేషన్లో ప్రతిరోజు పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల నుంచి రాజకీయ నాయకుల నుంచి పోలీస్ స్టేషన్లో ఖర్చుల నిమిత్తం డబ్బులు వసూలు చేస్తున్నది వాస్తవం కాదా, వీటి పైన ఇప్పటికే ప్రత్యేకమైన ఆధారాలు నిఘా విభాగం ఉన్నప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు పనిచేస్తున్న పోలీసుల పైన తక్షణమే ఈ రాష్ట్ర ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోకపోతే ప్రజల నుంచి వ్యతిరేకత తప్పదని పలువురు హెచ్చరిస్తున్నారు,

# పాల్వంచ సమగ్రఅభివృద్ధికి కట్టుబడి ఉన్న

### కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.
### ప్రజలతో ఎమ్మెల్యే ముఖాముఖికి విశేష స్పందన.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): పాల్వంచ : పాల్వంచ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని అదేవిధంగా పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వంనీ ఒత్తిడి చేస్తున్నానని ,అపరిష్కృత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని,లోతట్టు ప్రాంతాలకు సమస్యలకు పరిష్కారం చూపిస్తానని, కొత్తగూడెం నియోజకవర్గం లోని జంట నగరాలైన కొత్తగూడెం పాలవంచని అన్ని విధాలుగా సమగ్ర అభివృద్ధి చేయుట కొరకు గతంలోని రాష్ట్ర ముఖ్యమంత్రిని మరియు ఉప ముఖ్యమంత్రిని మరియు పలు శాఖల మంత్రులను కలవడం జరిగిందని వారు కూడా సానుకూలంగా స్పందించారని త్వరలో రాష్ట్రంలోనే కొత్తగూడెం నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతానన్నారు. పాల్వంచ పట్టణ, మండల ప్రజలతో కూనంనేని ముఖాముఖి కి విశేష స్పందన లభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ వివేక్, మున్సిపల్ కమిషనర్ డాకు నాయక్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, డి సుధాకర్, వి పద్మజ, సీపీఐ, ఏఐటీయూసీ



నాయకులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు ఇట్టి వెంకట్రావు అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు, ముత్యాల కిరణ్, ఎస్.కె లాల్ పాషా, జకరయ్య, వైఎస్ గిరి, భూక్య విజయ్, వేములపల్లి రాజశేఖర్, బానోత్ రంజిత్, బిక్కులాల్, కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మనోహర్, విజయ్, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతి వర్ధన్, విజయ్, వీరకుమార్, మున్సిపల్, రెవెన్యూ, ఎలక్ట్రికల్, పబ్లిక్ హెల్త్, పంచాయతీరాజ్ శాఖల డి ఈ లు, ఏ ఈ లు, మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత విద్య, వైద్యం పేదల దరిచేరాలి

### సీఎం రిలీఫ్ ఫండ్ పేదవర్గాలకు ఆసరా.
### రూ.53.34లక్షల విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన.
### కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : ఉచిత విద్య, వైద్యం అందుబాటులోకి వచ్చినప్పుడే పేదలకు మేలు జరుగుతుందని, పాలకులు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కంటితుడుపు మాత్రమేనని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో 177 మంది లబ్దిదారులకు మంజూరైన రూ.53.34లక్షల విలువచేసే చెక్కులను గురువారం పట్టణంలోని 'శేషగిరిభవన్'లో జరిగిన కార్యక్రమంలో అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ విద్య, వైద్యం ప్రజలకు ప్రాథమిక హక్కని, వీటిని ఉచితంగా అందించాల్సిన భాధ్యత పాలకులపై ఉంటుందన్నారు. ప్రభుత్వ వైద్యశాలలు, విద్యాసంస్థల్లో సరైన సౌకర్యాలు, వసతులు లేనికారణంగానే పేద వర్గాలు కార్పొరేట్ సంస్థలను ఆశ్రయించి నష్టపోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేస్తేనే పేదలకు సరైన న్యాయం జరుగుతుందని, ఆ వైపుగా ప్రభుత్వం అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్పొరేట్ ఆస్పత్రులు, విద్య సంస్థలపై ప్రభుత్వ నియంత్రణ అవసరమని, దోపిడీకి గురవుతున్న ఈ సంస్థల



నుంచి ప్రజలను ప్రధానంగా పేదలను కాపాడాల్సిన అవసరం ఉందని పాలకులపై ఉందన్నారు. రిలీఫ్ ఫండ్ మంజూరులో కటాఫ్ విధానం కాకుండా ఖర్చైనా మొత్తాన్ని మంజూరు చేసేవిధంగా ప్రభుత్వంపై వత్తిడి చేస్తున్నట్లు తెలిపారు. మంజూరైన చేసిన సీఎం రిలీఫ్ సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, సొసైటీ చైర్మన్ మండే వీరహన్మంతరావు, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, భూక్యా దస్రు, కందుల భాస్కర్, కుమారి హన్మంతరావు, భూక్యా శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, నూనావత్ గోవిందు, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, గొనె మని, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పి ఎం జి యువసేన సభ్యులు ఆర్ వెంకటేశ్వర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన!



### మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా!!

నర్సాపూర్(గౌతమ్ న్యూస్): శివంపేట మండల పబ్బమహేష్ గుప్తయువసేన సభ్యులు, మాజీ గ్రామ పంచాయతీ పాలకవర్గం ఉపసర్పంచ్ రాజి పేట పద్మ వెంకటేశ్వర్ జన్మదినం సందర్భంగా శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు మాజీజెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా రాజిపేట వెంకటేశ్వర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరంమాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త మాట్లాడుతూ ఆ భగవంతుని దయవల్ల నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని మాజీ జెడ్పీటిసి పబ్బ మహేషగుప్తా అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు, శివంపేట గ్రామపంచాయతీ మాజీ పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కోర్ట్ నందు ఆటల పోటీలు నిర్వహించిన

### జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్





మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా కోర్టులో స్వతంత్ర దినోత్సవ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు క్యారం బోర్డు, పురుషుల విభాగంలో స్పాట్, మహిళలకు చెంచాలో నిమ్మ పండు అట, కళ్లకు గంతలు కట్టి కొండను పలగొట్టడం లాంటి ఆటలు నిర్వహించారు. ఈ ఆటల పోటీలలో న్యాయవాదులు చిన్న పెద్ద తేడా లేకుండా ఆనందంగా ఆడారు. వీరితోపాటు జిల్లా కోర్టు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని, ఈ పోటీలలో సరదాగా జడ్జీలు సురేష్, తిరుపతి లు ఆడి ఆటల పోటీలకు మరింత ఉత్తేజాన్ని తీసుకొచ్చారు. ఈ ఆటల పోటీలు ప్రారంభించిన సందర్భంగా జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ మాట్లాడుతూ అందరూ కలిసే కట్టుగా దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చి, మనకు ఇంతటి స్వేచ్ఛను ప్రసాదించిన మహానుభావులకు ధన్యవాదాలు. అదేవిధంగా వారిని స్మరించుకుంటూ మనము ఏ ఆటల పోటీలు నిర్వహించుకుంటున్నాం. ఆటలు మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యానికి మంచి దోహదపడతాయని, ఈ కార్యక్రమంలో నా కుటుంబ సభ్యులు పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మానుకోట జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్, సీనియర్ సివిల్ జడ్జ్ సురేష్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ తిరుపతి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పద్మాకర్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలుకమారి వెంకటేశ్వర్లు, ప్రభుత్వ న్యాయ వాది కొంపల్లి వెంకటేశ్వర్లు, అదనపు ప్రభుత్వ న్యాయ వాది బోనగిరి ఆనంద్ కుమార్, పరిపాలన అధికారి, న్యాయ వాద బృందం, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలలో స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమం ముఖ్యఅతిథిగా పాల్గొన్న

### సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధిరెడ్డి





మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 36, 22 వార్డుల్లో స్వచ్ఛధనం -పచ్చదనం కార్యక్రమం ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధిరెడ్డి. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఈరోజు 22, 36 వార్డుల్లో ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛధనం - పచ్చదనం కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి శుభ్రత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, శుభ్రత పాటించాలని తాగే నీళ్లు ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, అదేవిధంగా జ్వరాలు ఎవరికైనా వచ్చినా వెంటనే ఆశా వర్కర్లకు తెలియజేయాలని టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ తదితర విష జ్వరాల బారిన పడకుండా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఇంటింటికి తిరిగి కోరారు. ముఖ్యంగా 36వ వార్డులో గుంతలు ఉండి నీళ్లు ఆగినచోట జెసిబి తో నీళ్లను సైడ్ కాలువలకు మళ్లించి ప్రజల రవాణాకు ఇబ్బందులు లేకుండా చేశారు. ఈ కార్యక్రమంలో అశ్విని, యుగంధర్, నల్ల శీను, జ్యోతి, మాధవి, లలిత, ఉపేందర్, సుజాత, వార్డు ప్రజలు, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, మహబూ, మంద శంకర్, తండా శ్రీనాథ్, కేదాసు రమేష్, సిపిఐ జిల్లా నాయకులు, టౌన్ నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన హాస్టల్లో కొనసాగుతూ యధాచగా దందా

### బదిలీలు జరిగిన అదే స్థానంలో కొనసాగుతున్న వార్డెన్ లను సస్పెండ్ చేయాలి

### తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు- మాలోత్ శాంతి కుమార్ నాయక్



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా అధికారులు అండ దండలతో డిప్టేషన్ లపై కొనసాగుతున్న వార్డెన్లను, మరియు వారికి సహకరిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలి. బదిలీ అయిన వార్డెన్లు తక్షణమే వారి స్థానానికి పంపించాలి. మహబూబాబాద్ గిరిజన శాఖలో రోజురోజుకు అవినీతి పెరిగిపోతుందని, అవినీతికి అడ్డాగా మానుకోట గిరిజన శాఖ అయిపోయిందని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మలోత్ శాంతి కుమార్ నాయక్ అన్నారు. వార్డెన్ లో బదిలీ ప్రక్రియలో భాగంగా కౌన్సిలింగ్లో నిర్వహించిన సంగతి తెలిసిందే, కానీ కౌన్సిలింగ్లు నిర్వహించిన వారికి కేటాయించిన హాస్టళ్లకు వెళ్లకుండా అదే హాస్టల్లో కొనసాగుతూ యధాచగా దందా చేస్తున్నారని మండిపడ్డారు. హాస్టల్ విద్యార్థులకు సరైన భోజనం, మెనూ పాటించకుండా గిరిజన విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్న గిరిజన శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని తెలిపారు. వార్డెన్లకు సహకరిస్తున్న అధికారులను గుర్తించి తక్షణమే వారిపై కూడా చర్యలు తీసుకోవాలని శివవర్మ నాయక్ డిమాండ్ చేశారు. తక్షణమే కౌన్సిలింగ్ లో వార్డెన్ లకు కేటాయించిన హాస్టళ్లకు పంపించాలని, లేకపోతే జిల్లా కలెక్టరేట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

## ర్యాగింగ్, మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహనా సధస్సు

## ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం

### ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్,ఎస్ఐ తాజుద్దీన్.




ఏటూరు నాగారం(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: విద్యార్థులు ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని వారి పైన చట్ట ప్రకారం కేస్ నమోదు చేయడం జరుగుతుందని అందువల్ల వారు భవిష్యత్తులో ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగాన్ని పొందడానికి కూడా అనర్హులు అయ్యే అవకాశం ఉందని సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్, తెలిపినారు. ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ర్యాగింగ్ భూతంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఇది అత్యంత అమానుష చర్యని, తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం, వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థి లక్ష్యం కాదు అని తెలిపినారు. ర్యాగింగ్ చేయడం నేరమని, ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ హెచ్చరించారు. విద్యార్థులు సీనియర్స్, జూనియర్స్ అనేది తేడాలేకుండాస్నేహపూర్వకంగా కలిసిమెలిసివిద్యనభ్యసించాలని కోరారు కోరారు. ర్యాగింగ్ లాంటి కేసుల్లో ఇరుకుంటే వారి బంగారు భవిష్యత్తు కోల్పోతారు, వ్యసనాలకు బానిసై విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. విద్యార్థులు మొదట తాము చదువుకోవడానికి కళాశాలలకు వస్తున్నామని విషయాన్నిగుర్తుంచుకోవాలన్నారు. సరదాలకు వెళ్ళి కష్టాలను కొని తెచ్చుకోవద్దని, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. సీనియర్ విద్యార్థులు ఆదేశించినప్పటికీ , జూనియర్ విద్యార్థులు తమ ఇష్టానికి వ్యతిరేకంగా ఏదైనా చేయడం మానుకోవాలి, విద్య సంస్థల యజమానులకు పిర్యాదు చేయాలని అన్నారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేస్తూ దోషులుగా నిలవద్దని కోరారు. ర్యాగింగ్ కు పాల్పడే వారి వివరాలను డయల్ 100 కు తెలియజేసి పోలీసు సహాయం పొందవచ్చు అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైందని అన్ని విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సులు నిర్వహించాలని, యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను, సిబ్బందిని ఆదేశించడం జరిగినదని తెలిపినారు. యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను, నడవడికను గమనించాలని తెలిపినారు. ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు, పిల్లలు తల్లిదండ్రులు మంచి పేరుప్రతిష్టలను తేవాలి అని కోరారు. ఈ కార్యక్రమం సిఐ అనుముల శ్రీనివాస్.. ఎస్సై. తాజుద్దీన్. అధ్యాపక సిబ్బంది , పోలీసు సిబ్బంది మరియు .విద్యార్థులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ నియంత్రణకు జిల్లా స్కూల్,కళాశాలయాజమాన్యంతో జిల్లా ఎస్ పి భేటీ

### ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే కేసులు నమోదు చేస్తాం. జిల్లా ఎస్పీ డా. శబరిష్.



ఏటూరునాగారం(ములుగు)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ఈరోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ర్యాగింగ్ నియంత్రణపై స్థానిక కళాశాల ప్రిన్సిపల్ మరియు యాజమాన్యంతో జిల్లా ఎస్పీ



ప్రత్యేకసమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కళాశాలలు ప్రారంభమైనందున ర్యగింగ్ నియంత్రణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి వివరించారు. పాఠశాలలో మరియు కళాశాలలో యాంటీ,ర్యాగింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రతి కళాశాలలో ఒక ప్రత్యేక నోడల్ అధికారిని నియమించాలని విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో విద్యను అభ్యసించేలా ఏర్పాట్లను చేపట్టాలని తెలియజేశారు. ఎవరైనా రాగింపు పాల్పడితే పోలీసులను ఎలా ఆశ్రయించాలి ఎలా అప్రమత్తంగా వ్యవహరించాలి అనే దానిపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా పోలీస్ శాఖ ద్వారా అవగాహనా కార్యక్రమాలు చేపడతామని స్థానిక పోలీస్ స్టేషన్ అధికారులు సైతం ప్రతి కళాశాలలో విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తారని గోడ ప్రతుల ద్వారా ర్యాగింగ్ పాల్పడితే కలుగు నష్టాలను తెలియపరుస్తామని ఎస్పీ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థిని విద్యార్థులకు తెలియజేస్తూ :-లి ర్యాగింగ్ కు పాల్పడితే యాంటీ,ర్యాగింగ్ చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని తద్వారా వారి జీవితం అంధకారమయం అవుతుందని ఇతర ఏ కాలేజీలో కూడా వారికి అడ్మిషన్ లభించదని ఈ విషయాన్ని ప్రతి ఒక్క తల్లి తండ్రి గమనించి వారి పిల్లలకు తగు మార్గదర్శకాలను తెలియపరచాలని ఎస్పీ కోరారు. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే వెంటనే పోలీసువారికి డయల్ 100 లేదా8712670120 అను నెంబర్ కు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా లో గల వర్నమెంట్ డిగ్రీ కాలేజ్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ మహర్షి డిగ్రీ కాలేజ్ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ జాకారం మోడల్ స్కూల్ మరియు మోడల్ జూనియర్ కాలేజ్ టీఎస్ యెస్ ఆర్ యెస్ స్కూల్ కళాశాల ప్రిన్సిపల్స్/ యాజమాన్యం ములుగు డి ఎస్పీ రవీందర్ సీఐ శంకర్ ములుగు ఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఉచిత స్వయం ఉపాధి వృత్తి విద్యా శిక్షణ పొందిన మహిళలకు రాత పరీక్ష

సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు మధురవాణి షాలెం రాజు.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం ఏరియాలోని ఆర్.సి.ఓ.ఏ క్లబ్ నందు తేదీ. 08-08-2024 (గురువారం) న సింగరేణి సేవా సమితి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో టైలరింగ్, మగ్గం వర్క్ మొదలగు వృత్తి విద్య శిక్షణను ఆర్థిక సంవత్సరం 2023-24లో పూర్తి చేసిన మహిళలకు రాత పరీక్ష నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి. మధురవాణి షాలెం రాజు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ అందిస్తున్న ఉచిత స్వయం ఉపాధి శిక్షణను పొందిన మహిళలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా ఉండాలని అలాగే నిరుద్యోగతను తగ్గించుటకు మహిళలకు, గృహిణులకు ఈ అవకాశం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని మరియు ఈ వృత్తి శిక్షణను నేర్చుకున్న మహిళలు తమ ద్వారా ఇతరులకు జీవనోపాధి కల్పించే విధంగా ఉండాలని తెలియజేశారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం 2024-25 గాను కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కోర్సులు టైలరింగ్ మరియు మగ్గం వర్క్ కోర్సులను జలగం నగర్, సత్తుపల్లి నందు ప్రారంభించారు. ఈ కోర్సులలో చేరిన మహిళలు మరియు గృహిణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొత్తగూడెం ఏరియాలోని టైలరింగ్, మగ్గం వర్క్ కోర్సులలో వృత్తి శిక్షణను పొందిన మొత్తం 159 మంది మహిళలకు గాను 151 మంది మహిళలకు వారు శిక్షణ పొందిన కిష్టారం, ఎన్టీఆర్ నగర్ మరియు పీవీ నరసింహారావు కాలనీ సేవా సెంటర్ నందు రాత పరీక్ష నిర్వహించడం జరిగింది. అలాగే స్పోకెన్ ఇంగ్లీష్ కంప్యూటర్ కోర్స్ నేర్చుకున్న మహిళలకు సర్టిఫికెట్ అందజేయడం జరిగింది. ఈ పరీక్ష నిర్వహణలో సీనియర్ పిఓ కే. దేవదాస్, విజయ సందీప్, శ్రీమతి పద్మజా కోటిరెడ్డి, శ్రీమతి ఉషాశ్రీ ప్రహ్లాద్, డి.ఎస్. శివ కుమార్ సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ (హైదరాబాద్) బి.నరేష్, ఖాదీ గ్రామ ఉద్యోగ్ మహా విద్యాలయ అధికారి, సిహెచ్.సాగర్ కొత్తగూడెం ఏరియా సేవ కో-ఆర్డినేటర్ , సేవా సెక్రటరీలు ఇతర వృత్తి శిక్షణ ఇచ్చు అధ్యాపకులు, సేవా సభ్యులు పాల్గొన్నారు.

## 5లీటర్ల నాటు సారా పట్టివేత

టేకులపల్లి (గౌతమ్ న్యూస్): పాత తడికలపూడి గ్రామపంచాయతీ కోక్య తండ గ్రామంలో టేకులపల్లి ఎస్సై గారు మరియు వారి సిబ్బందితో విశ్వసనీయ సమాచారంతో గుగులోత్ లచ్చ ఇంట్లో 5 లీటర్ల సారా పట్టుకోవడం జరిగింది

## ఆగస్టు 18 న ఛలో మానుకోట

### సేవాలాల్ సేన మానుకోట జిల్లా సదస్సు కర పత్ర ఆవిష్కరణ



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): గురువారం మానుకోట జిల్లా కేంద్రం లోని కొత్త కూరగాయల మార్కెట్ నందు సేవాలాల్ సేన జిల్లా కన్వీనర్ గుగులోత్ నందులాల్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కో కన్వీనర్ సేవాలాల్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ ఆగస్టు 18 న ఉదయం 10 గంటలకు పేరాల లక్ష్మి కట్టయ ఫంక్షన్ హాల్ నందు జరిగే సేవాలాల్ సేన జిల్లా సదస్సుకు ముఖ్య అతిథిగా వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్ విచ్చేస్తున్నారు. నూతన జిల్లా కమిటీ ఎన్నిక కలదు. కావున సేవాలాల్ సేన జిల్లా, మండల, అనుబంధ సంఘాల నాయకులు, గిరిజన మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు, అందరూ భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బాదవత్ రాంబాయి నాయక్, మాలొత్ సురేష్ నాయక్, జర్పుల బాలు నాయక్, బాణోత్ నరేందర్ నాయక్, భూక్యా ప్రవంతి మోహన్ నాయక్, పూజ బాయి, బోడ సుమన్ నాయక్, ధరవత్ శ్రీను నాయక్, భూక్యా సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మానుకోటలో తీజ్ పండుగ వేడుకలు

### భూక్య హరి నాయక్ విజయ



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): 26వ వార్డు భగత్ సింగ్ కాలనీ భూక్య హరి నాయక్ విజయ సమక్షంలో బోగ్బండారో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గుగులోత్ రాజు నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ నగర్ కాలనీ, విక్రంనగర్ కాలనీ, కాకతీయ కాలనీ, బ్యాంక్ కాలనీ, సిగ్నల్ కాలనీ ఉన్న మన బంజారా ఆరాధ్యదైవం, మహా సేవాలాల్ మహారాజ్ కి, మన బంజారాలు భోగ్ బందరో నిర్వహించి, అన్న ప్రసాదం చేశారు. ఈ కార్యక్రమం కమిటీ కుటుంబ సభ్యులు లచ్చు నాయక్ తార, బానోత్ రామోజీ సీత, భూక్య హరి నాయక్ విజయ, లావుడియా బిచ్చు కాంతి, భూక్య సురేష్ సోనియా, మాలోత్ బాలు దేవి, గూగులోత్ రంజిత్ కమల, భూక్య బద్రు మంజుల, భూక్య శంకర్ ప్రమీల, వాంకుడోత్ సురేష్ శోభ, హరి కళ్యాణి, లంబాడి సోదరులు పాల్గొన్నారు



## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శివ వైద్యం కోసం రూ. 30వేలఆర్థిక సహాయం



వరంగల్ (గౌతమ్ న్యూస్): యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో గోవిందరాజుల గుట్ట , గిర్మజీపేట , వరంగల్ జిల్లా కు చెందిన " పసుపులేటి శివ గతంలో యాక్సిడెంట్ జరిగినప్పుడు రెండు కాళ్లు విరగడం జరిగింది. అప్పుడు రెండు కాళ్ళకు ఆపరేషన్ జరిగింది. కాళ్ళలో ఉన్న రాడ్లు తీయడం , రీ ఆపరేషన్ కోసం ఆర్థిక పరిస్థితి బాగుగాలేనందున , ఈ కష్టకాలంలో వారి కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేయాలని యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) తన వాట్సప్ సోషల్ మీడియా ద్వారా , వీరి కుటుంబానికి సహాయం చేయవలసిందిగా కోరడంతో దాతలందరి సహకారంతో ముఖ్యంగా రక్తదాతలు , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులు , వరంగల్ పోలీస్ శాఖ వారి సహకారంతో సేకరించిన మొత్తం అమౌంట్ 30,000/- రూపాయలు పసుపులేటి శివకు మెరుగైన వైద్యం కోసం ఆర్థికంగా సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్థికంగా సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , పోలీస్ కానిస్టేబుల్ కూరకుల నవీన్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెళ్ళి కార్తిక్ , అమర్ , మహేష్ , నగేష్ , చిరంజీవి , భాస్కర్ , సూర్య ప్రకాష్ , శ్రీనివాస్ , మానస , రజిత , సతీష్ , రమేష్ , ప్రశాంత్ , అశోక్ , నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దశ దిన ఖర్మ కు హాజరైన మోకుదెబ్బనాయకులు



నర్సంపేట(గౌతమ్ న్యూస్): ద్వారక పేట, సర్వాపురం గౌడ సంఘము మాజీ అధ్యక్షులు కీశే. విలసాగరం సుదర్శన్ గౌడ్ దశ దిన ఖర్మ కార్యక్రమం ఎం. ఏ. ఆర్.. గార్డెన్ లో గురువారం జరిగింది. సుదర్శన్ గౌడ్ చిత్ర పటానికి రమేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం కీశే. సుదర్శన్ గౌడ్ కుటుంబ సభ్యులను రమేష్ గౌడ్ పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మోకుదెబ్బ జాతీయ ప్రచార కార్యదర్శి గుళ్ళపల్లి ఉమేందర్ గౌడ్, రాష్ట్ర నాయకులు మాచర్ల ఐలుమల్లు గౌడ్, శీలం వీరన్న గౌడ్,మద్దెల సాంబయ్య గౌడ్, మచ్చిక రాజు గౌడ్,బోడిగే మల్లేశం గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపాగాని వెంకట్ గౌడ్,కొండి రాము గౌడ్, గంధసిరి సాంబరాజు గౌడ్,ఆర్టీసి జేఏసీ నాయకులు వేముల రవి గౌడ్, విలాసాగరం నరేందర్ గౌడ్,డీలర్ రామగోని సుధాకర్ గౌడ్, కందుకూరి అశోక్ గౌడ్, ఊడ్గుల లక్ష్మినారాయణ గౌడ్,బోడిగే నవీన్ గౌడ్, ఏరుకొండ రాజేందర్ గౌడ్,పులి తిరుపతి, కోయేడి సంపత్ గౌడ్, చీకటి చిరంజీవి గౌడ్,బూర్గు సురేష్ గౌడ్, మోహన్, భాస్కర్,ఊడ్గుల సునీల్ గౌడ్, గుళ్ళపల్లి సురేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నిర్ణయంతో వైసీపీకి షాక్
## ఆ జిల్లా భూముల యజమానులు సేఫ్



ఆంధ్రప్రదేశ్ లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే కొన్ని నెలలకు ముందు ఉమ్మడి కర్నూలు జిల్లాలో అనేక అక్రమాలు జరిగాయని వెలుగు చూసింది. వేల కోట్ల రూపాయల విలువైన భూములు కొట్టేయడానికి అప్పటి వైసీపీ నాయకులు అనేక ప్రయత్నాలు చేశారని తెలిసింది. అయితే ఎన్నికల సమీపించడంతో రిజిస్ట్రేషన్లు చేయించుకోలేని కొందరు వైసీపీ నాయకులు తరువాత కూడా ఫ్రీహోల్డ్ భూములు కాజేయడానికి ప్రయత్నించారని వెలుగు చూసింది. అయితే ఇంతలో ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం రావడంతో ఆ వైసీపీ నాయకులు ఇప్పుడు టెన్షన్ పడుతున్నారని తెలిసింది. ముఖ్యంగా నంద్యాల పట్టణం సమీపంలోని భూ దోపిడీ దారులపై అనేక మంది బాధితులు ఫిర్యాదులు చెయ్యడంతో వెంటనే రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలని కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కూటమి ప్రభుత్వం ఆదేశాలతో భూములు లాక్కోవాలని ప్రయత్నించిన వైసీపీ నాయకులు అయోమయంలో పడ్డారని తెలిసింది. ఇదే సందర్భంలో కొందరు భాదితులు మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సహాయంతో కూటమి ప్రభుత్వానికి ఫిర్యాదులు చేశారు. సమాచారం తెలుసుకున్న కూటమి ప్రభుత్వం నంద్యాల జిల్లాలోని పలు చోట్ల భూముల రిజిస్ట్రేషన్లు నిలిపివేయాని ఆదేశాలు జారీ చేసింది. జగన్ ప్రభుత్వం గత ఏడాది ఎసైన్డ్ భూములకు పూర్తి యాజమాన్యం హక్కులు కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఎసైన్డ్ భూములు ఉన్న వారిని, డీ పట్టా భూముల లబ్దీదారులను సంప్రదించిన వైసీపీ నాయకులు ఆ భూములను లాక్కొవడానికి ప్రయత్నించారని ఆరోపణలు ఉన్నాయి. అయితే ఎదురు తిరిగిన ఆ భూముల యజమానులను బెదిరించి వారిని నుంచి కొన్ని భూములను బలవంతంగా లాక్కొన్నారని, అయితే అంతలోనే అసెంబ్లీ ఎన్నికలు రావడం, ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం మారిపోవడం వైసీపీ నాయకులు సైలెంట్ అయ్యారని తెలిసింది. చేతికి వచ్చిన భూములు వెనక్కి వెళ్లిపోవడం, కూటమి ప్రభుత్వం రిజిస్ట్రేషన్లు నిలిపివేయడంతో ఆ విషయం వైసీపీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిసింది. ఆళ్లగడ్డ, నంద్యాల, బనగానపల్లె, నందికొట్కూరు, శ్రీశైలం, డోన్ ప్రాంతాల్లో కొన్ని వేల ఎకరాల భూములు ఫ్రీహోల్డ్ ప్రక్రియలో ఉన్నాయని అధికారులు అంటున్నారు. నంద్యాల జిల్లాలోనే కాకుండా ఉమ్మడి కర్నూలు జిల్లాల్లోని చాలా మండలాల్లో అసైన్డ్ భూములపై, ఫ్రీహోల్డ్ భూములపై కన్ను వేసిన వైసీపీ నాయకులు ఇప్పుడు హడలిపోతున్నారని తెలిసింది.

## ఏపీలో వాగ్నర్ గ్రూప్ తరహాలో హత్యలు జరుగుతున్నాయి



ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో గత 60 రోజుల పాలనలో రోజుకో హత్య జరుగుతోందన్నారు వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి. రాష్ట్రంలో ఈ హత్యలకు ఎవరు పాల్పడుతున్నారో అందరికీ తెలుసు అంటూ కామెంట్స్ చేశారు. ఇదే సమయంలో బడ్జెట్‌లో పోలవరానికి నిధులు కేటాయించకుండా ఎలా ప్రాజెక్ట్ నిర్మాణం ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. కాగా, ఎంపీ విజయసాయిరెడ్డి పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొన్నారు. ఈరోజు రాజ్యసభలో ఫైనాన్స్ బిల్లుపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా రాజ్యసభలో ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 60 రోజుల్లో 36 రాజకీయ హత్యలు జరిగాయి. ఎవరు ఈ హత్యలకు పాల్పడుతున్నారో అందరికీ తెలుసు. వాగ్నర్ గ్రూపు తరహాలో హత్యలకు పాల్పడుతున్నారు. రాష్ట్రంలో పోలీసు భద్రతను పెంచాలి, హోంశాఖకు తగిన నిధులు కేటాయించాలన్నారు. అలాగే, తెలంగాణ నుంచి ఏపీ జెన్‌కోకు రూ. 7000 కోట్ల బకాయిలు రావాలి. ఏపీకి బకాయిలు చెల్లించాలని కేంద్రం తెలంగాణకు ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ బకాయిలు ఇవ్వని నేపథ్యంలో పన్నుల వాటాలో కోత విధించాలి. ఏపీలో ఎన్డీఏ సీఎం, తెలంగాణలో కాంగ్రెస్ సీఎం మధ్య స్నేహం కొనసాగుతోంది. ఏపీ ప్రయోజనాలను తాకట్టు పెట్టే విధంగా ఈ స్నేహం కొనసాగితే అంగీకరించం. పోలవరం ప్రాజెక్టు సవరించిన అంచనాలను మేరకు నిధులు ఇవ్వాలి. పోలవరం ప్రాజెక్టుకు బడ్జెట్లో నిధులు కేటాయించలేదు. ఇలా కేటాయింపులు లేకుండా ప్రాజెక్టులు ఎలా పూర్తి చేస్తారు. క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ తగ్గించాలి. సేవింగ్స్ బ్యాంకు ఖాతాలపై జరిమానాలు వేయవద్దు. సమగ్రమైన జీవిత బీమా పథకాలు తీసుకురావాలి' అని అన్నారు

# కామంతో రగిలిన కసాయి వైద్యుడు

**తోటి ఉద్యోగి ని వేధించిన కిరాతకుడు**
**లైంగికంగా వేధించారని బాధితురాలు సూపర్డెంట్ కు ఫిర్యాదు**
**నిందితుడి పై చర్యలు తీసుకుంటామన్న జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ శ్రీనివాసరావు**



మహబూబాబాద్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ బత్తుల శ్రీనివాసరావు, ఇతర వైద్యాధికారులు

మహబూబాబాద్ (గౌతమ్ న్యూస్): వైద్యో నారాయణ హరి అని దేవునితో సమానంగా కొలిచే వైద్యులే తోటి ఉద్యోగులను కామకోరికలు తీర్చాలని వేధించిన సంఘటన బుధవారం రాత్రి మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల పరిధిలో ఉన్న జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోని మెడికల్ విభాగంలో పనిచేస్తున్న స్టాఫ్ నర్స్ మహిళా ఉద్యోగి బుధవారం రాత్రి విధులు నిర్వహిస్తుండగా అదేరోజు రాత్రి జిల్లా ఆసుపత్రిలో జనరల్ మెడిసిన్ (ఎండి) ఓ వైద్యుడు ఎముకల విభాగానికి చేరుకొని సదరు మహిళా ఉద్యోగిని వేధించారు. తనలో రగులుతున్న కామ కోరికలను తీర్చాలని బలవంతం చేశారు. ఈ నేపథ్యంలో సదరు మహిళా ఉద్యోగి వైద్యుడి అభిప్రాయాన్ని నిరాకరించింది.. జరిగిన విషయాన్ని తెల్లవారు గురువారం కుటుంబ సభ్యులకు వివరించింది.. కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ బత్తుల శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేసింది. వీధుల్లో ఉన్న తనపై డ్యూటీ వైద్యుడు అసభ్యకరంగా ప్రవర్తించాడని, తనను మానసికంగా శారీరకంగా, లైంగిక వేధింపులకు తరచూ పాల్పడుతున్నారని ఆమె పిటిషన్ లో పేర్కొంది. ఈ విషయంపై స్పందించిన ఆసుపత్రి సూపర్డెంట్ బత్తుల శ్రీనివాసరావు, డిప్యూటీ సూపర్డెంట్ లగావత్ వెంకట్, ఆర్ఎంఓ జగదీష్ విలేకరుల సమావేశాన్ని హుటా హుటిన ఏర్పాటు చేసి మాట్లాడారు. ఆసుపత్రిలో మహిళా ఉద్యోగుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం చాలా బాధాకరమని ఈ విషయంపై ఓ మహిళా ఉద్యోగి నుంచి తమ దృష్టికి ఓ ఫిర్యాదు అందింది అన్నారు.. ఈ ఘటనపై తక్షణమే నిజనిర్ధారణ చేసి దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇప్పటికే డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, జిల్లా కలెక్టర్ అద్విత్ కుమార్ సింగ్, ఎస్పి రామ్నాథ్ కేకన్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.



మీడియాతో మాట్లాడుతున్న బాధితురాలు బంధువులు

# అన్నీ ఉచితాలైతే ఎలా..!




దీర్ఘకాలిక ప్రాతిపదికన పేదలకు ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించి ఉంటే సమాజంలో అసమానతలు చాలా వరకు తగ్గేవి. కానీ దూరదృష్టి లోపించిన మన పాలకులకు ప్రజల ఓట్ల కోసం సంక్షేమ పథకాల పేరుతో ప్రజాధనాన్ని పప్పు బెల్లంలా పంచి పెట్టడం మొదలైంది. తమిళనాడులో మొదటగా 90వ దశకంలో అప్పటి ముఖ్యమంత్రి జయలలిత ఉచితంగా ప్రెషర్ కుక్కర్లు, సైకిళ్లు, ల్యాప్‌ట్యాప్‌లు ఇవ్వడంతో మొదలైన దుష్ట సంప్రదాయం దేశమంతా విస్తరించింది. పోటీలు పడుతూ రాజకీయ పార్టీలు ఒకరిని మించి ఒకరు, అవసరం లేకున్నా సంక్షేమ పథకాల పేరుతో రకరకాల ఉచితాలను ఇవ్వడంతో జనాలు కూడా ప్రతి చిన్నదానికి ప్రభుత్వం వైపు చూస్తున్నారు.. రాష్ట్ర బడ్జెట్లో సంక్షేమపథకాల కొరకు సింహభాగం కేటాయించడంతో విద్య, వైద్యం మౌలిక వసతుల కల్పన, ఉపాధి కల్పన వంటి వాటికి బడ్జెట్ కేటాయింపులు తగ్గుతూ పోతున్నాయి. ప్రతి ప్రభుత్వ దవాఖానాలో ప్రజలకు ఉచితంగా కావలసిన మందులు ఇచ్చినా బాగుంటుంది. హైదరాబాదులోని పేరు మోసిన గాంధీ, ఉస్మానియా వంటి దవాఖానాల్లో పేదలకు ఉచి తంగా మందులు దొరకక అక్కడే ఉన్న ప్రైవేటు మందుల దుకాణాల్లో వేలు ఖర్చు చేసి మందులు కొనే పరిస్థితి ఉంది. అందుకే ప్రభుత్వ ఆదా యాన్ని, అభివృద్ధి పనులను దృష్టిలో ఉంచుకొని సంక్షేమ పథకాలు అర్హులకే అందేటట్లు పునఃపరిశీలించాలి. కేవలం ఎన్నికలను, ఓటర్లను దృష్టిలో ఉంచుకొని ప్రజాధనాన్ని వృధాచేయరాదు.

### అసమానతలు తొలగిపోక..

స్వాతంత్ర్యం వచ్చేనాటికి భారతదేశం పేద దేశంగా మిగిలిపోయింది. వ్యవసాయ భూములు కొందరు జమీందారులు, జాగీరుదారుల చేతిలో ఉండిపోయి రైతులు కౌలుదారులుగా మిగిలిపోయారు. అసలే పేద దేశం, దానికి తోడు సంపద కొందరి చేతిలో ఉండటం ప్రధాన సమస్యగా మారిపోయింది. ఈ సమస్యలన్నీ దృష్టిలో ఉంచుకొని బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం అనుకరణ-38లో, ప్రభుత్వం సమాజంలోని ఆర్థిక అసమానతలు తొలిగించాలని, అలాగే సమసమాజ స్థాపనకు చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. పేదవారికి విద్య ఒక హక్కుగా అందించాలని, అలాగే చట్టం ముందు అందరూ సమానులేనని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అసమానతలు తొలగించడానికి కొద్దిపాటి చర్యలు తీసుకొన్నా అసమానతలు తొలగకపోగా రాను రాను ఇంకా పెరుగుతూ పోతున్నాయి. భూసంస్కరణలు, జమీందారీ అబాలిషన్ చట్టం, వ్యవసాయ భూముల సీలింగ్ చట్టం, కౌలుదారు రక్షణ చట్టం చివరకు భూదాన ఉద్యమం వంటివి తీసుకురావడం జరిగింది. అయినా ఇవి సరిగా అమలు కాక ఇప్పటికీ చాలా భూములు రాజకీయ నాయకుల బినామీ చేతుల్లోనే ఉన్నాయి.

### విద్య, వైద్యంలో సంక్షేమమేది?

ప్రభుత్వం ప్రజల ప్రాణాలను, ఆస్తిని రక్షిస్తూ అవినీతి లేని మంచి పాలన అందించాలి. కానీ జరుగుతున్నది వేరుగా ఉంది. ప్రజాధనాన్ని బతుకమ్మ చీరలకు, పెళ్లిళ్లకు బంగారం, డబ్బులు రూపంలో ఇవ్వడం, దసరా, రంజాన్, క్రిస్టమస్ వంటి పండుగలకు ప్రభుత్వ ఖర్చుతో విందు భోజనాలు ఏర్పాటు చేయడం, కుల సంఘాల పేరుతో ప్రతి గ్రామంలో కుల సంఘాల భవనాలు కట్టించడం సమర్థనీయం కాదు. దేశంలో నాణ్యమైన ఉన్నత విద్య అందించడానికి మంచి కాలేజీలు స్థాపించి అందరికీ తగిన విద్యను అందించడానికి ప్రయత్నించకుండా విదేశాల్లో చదువుకునేందుకు ఆర్థిక సాయం అందజేయటం కూడా సమర్థనీయం కాదు. పేదలకు మంచి విద్యను అందించడం కూడా ఒక సంక్షేమ కార్యక్రమమే. ఇప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో సరియైన వసతులు లేక పిల్లలు అధిక ఫీజులు చెల్లించి ప్రైవేట్ బడులలో చదువుకుంటున్నారు.

### ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ..

ఇక వ్యవసాయ రంగంలో రైతులకు ఆర్థిక సహాయం అందించడం సమర్థనీయమే. అయితే రైతుబంధు, బోరుబావులకు ఉచిత కరెంటు, రెండు లక్షల వరకు రుణమాఫీ వంటివి అర్హులకు మాత్రమే అందజేయాలి. గత ప్రభుత్వం రైతుబంధు అందరికీ వర్తింపచేయడంతో పెద్ద ఎత్తున ప్రజాధనం దుర్వినియోగమైంది. ఇక బోరుబావులకు ఉచిత కరెంటు సరఫరా చేయడంతో విద్యుత్ కంపెనీలు పీకల్లోతు అప్పులలో ఉన్నాయి. బోరు బావులకు ఉచిత కరెంటు చిన్న, సన్నకారు రైతులవరకే ఇచ్చినా బాగుండేది. ఇక దళితబంధు కార్యక్రమం గురించి అందరికీ తెలిసిందే. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ అప్పటి ముఖ్యమంత్రి, దళితబంధు కార్యక్రమం రాజకీయ లబ్ధి ఆశించి ప్రారంభిస్తున్నానని చెపుతూ ప్రతి రాజకీయ పార్టీ ఏ సంక్షేమ పథకాన్ని అయినా ఏదో కొంత రాజకీయ లబ్ధి ఆశించే చేపడుతున్నారని చెప్పడం చూస్తే, నేడు దేశంలో రాజకీయ పార్టీలు ప్రజా ధనాన్ని ఏ విధంగా దుర్వినియోగం చేస్తున్నాయో అర్థమవుతుంది. ప్రభుత్వం చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో కమీషన్లు పెద్ద ఎత్తున ఉన్నాయి. అందుకు కాళేశ్వరం ప్రాజెక్టే ఉదాహరణ.

### సంక్షేమ పథకాలు అర్హులకే..!

ప్రజల్లో నైపుణ్యాన్ని పెంచుతూ ఉపాధి అవకాశాలు పెంచాలి. దాంతో పేదవారు, ఉన్నత విద్యకు అవకాశాలు లేనివారు నైపుణ్యాన్ని పెంచుకొని ప్రభుత్వం, బ్యాంకుల ద్వారా రుణాలు పొంది చిన్న చిన్న పరిశ్రమలు నెలకొల్పడానికి అవకాశం ఉంది. ఈ మధ్యనే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్‌కు చేపట్టిన కార్ర్యకమాలను అభినందించాలి. ఇక ఉచితాలు ముఖ్యంగా ఉచిత ప్రయా ణం, ఉచిత విద్యుత్, స్థలం ఉంటే ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయల గ్రాంటు, రుణమాఫీలు, వడ్డీ లేని రుణాలు వంటివి కొంతవరకు సమంజసమే అయినా పిండి కొద్దీ రొట్టె అన్న చందాన, ప్రభుత్వ ఆదాయాన్ని అభివృద్ధి పనులను దృష్టిలో ఉంచుకొని సంక్షేమ పథకాలు అర్హులకే అందేటట్లు పునఃపరిశీలించాలి. తెలంగా ణ రాష్ట్రంలో ప్రజా ప్రతినిధులకు దేశంలో ఎక్కడా లేని విధంగా జీతాలు, ఇతర సౌకర్యాలు ఉన్నా యి. మంత్రులు , మంత్రుల హోదా కలిగిన ఇతర కార్పొరేషన్ చైర్మన్ల ఆదాయపు పన్ను ప్రభుత్వ మే భరిస్తుందంటే ఇది కూడా ఒక ఉచితమే. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు తమ జీతభత్యాలను తగ్గించుకోవడం అలాగే వారి ఆదాయపు పన్ను వారే చెల్లించిన ప్రజలలో రాజకీయనాయకులపై గౌరవం పెరుగుతుంది.

## కౌన్సెలింగ్ జరిగిన అదే స్థానంలో కొనసాగుతున్న వార్డెన్ లను సస్పెండ్ చేయాలి

- లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఎల్ఎస్ఓ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు - గుగులోతు శివవర్మ నాయక్
- అధికారులు అండ దండలతో డిప్టేషన్ ల పై కొనసాగుతున్న వార్డెన్లను, మరియు వారికి సహకరిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలి
- బదిలీ అయిన వార్డెన్లు తక్షణమే వారి స్థానానికి పంపించాలి......
- అవినీతి గడ్డగా మారిన మానుకోట గిరిజన శాఖ - పట్టించుకునే నాధుడే లేడా....!



మహబూబాబాద్ (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ గిరిజన శాఖలో రోజురోజుకు అవినీతి పెరిగిపోతుందని, అవినీతికి అడ్డాగా మానుకోట గిరిజన శాఖ అయిపోయిందని లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఎల్ఎస్ఓ జిల్లా అధ్యక్షులు గుగులోతు శివవర్మ నాయక్ అన్నారు. వార్డెన్ లో బదిలీ ప్రక్రియలో భాగంగా కౌన్సిలింగ్లో నిర్వహించిన సంగతి తెలిసిందే, కానీ కౌన్సిలింగ్లు నిర్వహించిన వారికి కేటాయించిన హాస్టళ్లకు వెళ్లకుండా అదే హాస్టల్లో కొనసాగుతూ యధాచగా దందా చేస్తున్నారని మండిపడ్డారు. హాస్టల్ విద్యార్థులకు సరైన భోజనం, మెనూ పాటించకుండా గిరిజన విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్న గిరిజన శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని తెలిపారు... వార్డెన్లకు సహకరిస్తున్న అధికారులను గుర్తించి తక్షణమే వారిపై కూడా చర్యలు తీసుకోవాలని శివవర్మ నాయక్ డిమాండ్ చేశారు. తక్షణమే కౌన్సిలింగ్ లో వార్డెన్ లకు కేటాయించిన హాస్టళ్లకు పంపించాలని, లేకపోతే జిల్లా కలెక్టరేట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లంబాడీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ (LSO) జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు రమేష్ నాయక్,బానోతు హరిలాల్ నాయక్,తరుణ్, బబ్బులు,వినయ్ పాల్గొన్నారు...

## స్మగ్లింగ్ చేయడం హీరోయిజం అయ్యింది..!



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన కొన్ని కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే ఈ మధ్య కాలంలో అడవిలా పరిరక్షణపై దృష్టి పెయిన పవన్ కళ్యాణ్ తాజాగా కొన్ని కామెంట్స్ చేసారు. ఒక్కపుడు సినిమాలో హీరోలు అడవులను కాపాడేవారు. వాటిని స్మగ్లింగ్ నుండి రక్షించేవారు. కానీ ఈ రోజుల్లో స్మగ్లింగ్ చేయడం హీరోయిజం అయ్యింది అంటూ.. ఒక్క సినిమా వ్యక్తిగా అలాంటి సినిమాలు చేయడం నాకు కష్టం.. అది బయటికి మంచి మెసేజ్ ను ఇవ్వలేదు అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. అయితే పవన్ కళ్యాణ్ చేసిన ఈ కామెంట్స్ తర్వాత మెగా ఫ్యాన్స్ అలాగే బన్నీ ఫ్యాన్స్ మధ్య సోషల్ మీడియాలో వార్ మొదలయ్యింది అనే చెప్పాలి. ఎందుకంటే ఈ మధ్య కాలంలో వచ్చిన అల్లు అర్జున్ సినిమా పుష్ప స్మగ్లింగ్ నేపథ్యంలో ఉంటుంది అనేది అందరికి తెలిసిందే. దాంతో ప్రస్తుతం సోషల్ మీడియాలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు రకరకాల వాదనలకు దారి తీస్తున్నాయి.

## లోక్‌సభలో వక్ఫ్ బిల్లు... వ్యతిరేకించిన ప్రతిపక్షాలు



న్యూఢిల్లీ : 'ద వక్ఫ్ (సవరణ) బిల్లును కేంద్ర ప్రభుత్వం గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఈ సవరణ బిల్లును కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖామంత్రి కిరణ్ రిజుజు సభలో ప్రవేశపెట్టారు. అయితే, ఈ బిల్లును తాము వ్యతిరేకిస్తామని సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ప్రకటించారు. ఈ సవరణ బిల్లుపై ప్రభుత్వంపై ఆయన విరుచుకుపడ్డారు. సవరణల ముసుగులో బిజెపి వక్ఫ్ బోర్డు భూములను విక్రయించడానికి ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. బిజెపిలో 'జనతా'కు బదులుగా, 'జమీన్'ను చేర్చాలని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా అఖిలేష్ యాదవ్ సోషల్‌మీడియాలో పోస్టు చేశారు. ' 'వక్ఫ్ బోర్డు' సవరణలన్నీ కేవలం ఒక సాకుమాత్రమే. డిఫెన్స్, రైల్వే నాజుల్ ల్యాండ్ వంటి భూములను విక్రయించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ బిల్లులోని సవరణలు బిజెపి ప్రయోజనాల కోసమే జారీ చేయబడ్డాయి. ఇది బిజెపికి ప్రయోజనం చేకూర్చే పథకాల గొలుసులోని మరొక లింక్ మాత్రమే' అని అఖిలేష్ యాదవ్ సామాజిక మాధ్యం ఎక్స్ పోస్టులో ఆరోపించారు. అలాగే శివసేన (యుబిటి) కూడా 1995 నాటి సవరణబిల్లును తెచ్చిన కేంద్ర ప్రభుత్వంపై మండిపడింది.

## మహిళల కోసం అద్భుతమైన పథకం ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం!



కేంద్ర ప్రభుత్వం స్త్రీల కోసం గాను మహిళ సమ్మన్ సేవింగ్స్ సర్టిఫికెట్ అనే ప్రత్యేక పథకాన్ని అమలు చేయడం జరిగింది. ఇక ఈ మహిళ సమ్మన్ పథకం అనేది ఒక పొదుపు పథకం. ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యం ఏంటంటే మహిళలకు మెరుగైన వడ్డీ రేటును అందించడం. ఇక కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఎంఎస్ఎస్‌సి పథకానికి ఎలా దరఖాస్తు చేసుకోవాలి? ఈ స్కీంకి ఎవరు అర్హులు? ఈ స్కీం దరఖాస్తు కోసం అవసరమైన పాత్రలు ఏంటి వంటి పూర్తి వివరాల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ మహిళ సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ పథకంలో మహిళలు పెట్టుబడి పెట్టడం ద్వారా ఎక్కువ వడ్డీని పొందవచ్చు. అందువల్ల మహిళలు ఎక్కువగా లాభం పొందవచ్చు. తపాలా శాఖ నిర్వహిస్తున్న ఈ మహిళ సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ స్కీం అనేది భారతదేశంలోని మహిళలకు చాలా ప్రయోజనకరంగా ఉండనుంది. ఇక ఈ పథకం ద్వారా మహిళలకు కేంద్ర ప్రభుత్వం 7.5% వడ్డీని అందిస్తుంది. అయితే మీరు ఈ ఖాతాని క్లోజ్ చేసినప్పుడు 7.5% వడ్డీకి బదులు 5.5% వడ్డీని పొందుతారు. మహిళలు ఈ స్కీం ద్వారా తక్కువ కాలానికి పెట్టుబడి పెట్టి మంచి లాభాలను పొందవచ్చు. అయితే ఈ పథకంలో మాత్రం మహిళలు కేవలం రెండు సంవత్సరాలు మాత్రమే పెట్టుబడిని పెట్టాల్సి ఉంటుంది. ఇక ఈ స్కీంలో మాక్సిమం పెట్టుబడి 2 లక్షలుగా నిర్ణయించడం జరిగింది. ఈ స్కీంకి దరఖాస్తు చేసుకోవాలి అనుకునే వారు భారతీయులై ఉండాలి. ఈ స్కీం కేవలం మహిళలు మరియు బాలికలకు మాత్రమే వర్తిస్తుంది. ఈ పథకానికి వ్యక్తిగత మహిళలు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. స్త్రీలు ఈ పథకాన్ని పొందాలంటే పోస్ట్ ఆఫీస్ లేదా అధికృత బ్యాంకులలో ఎంఎస్ఎస్‌సి అకౌంట్ ఓపెన్ చెయ్యాలి. 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు కలిగిన బాలికలు లేదా వారి తల్లిదండ్రులు ఈ అకౌంట్ ఓపెన్ చెయ్యడానికి అర్హులవుతారు. ఇక ఈ పథకంలో ఖాతా తెరిచేందుకు మీరు ఫారమ్ 1 ని పూర్తి చేయాలి.

## ఎమ్మెల్సీ ఎన్నిక వేళ వైసీపీకి మరో షాకిచ్చిన గంటా !

### త్వరలో జరిగేది ఇదే..!



విశాఖ కార్పోరేషన్ స్థాయిసంఘం ఎన్నికల్లో కూటమి క్లీన్ స్వీప్ నేపథ్యంలో టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఇవాళ కీలక వ్యాఖ్యలు చేశారు. టీడీపీ గేట్లు తెరిస్తే వైసీపీ ఖాళీయే అన్నారు. జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో కూటమి సాధించిన విజయం రాష్ట్రంలో ఇకపై జరిగే అన్ని ఎన్నికల్లో గెలుపుకు నాంది అన్నారు. విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని త్వరలో ప్రకటిస్తామన్నారు. విశాఖలో భూ దందాలపై త్వరలో మొత్తం డిటైల్స్ ప్రజల ముందు ఉంచబోతున్నామని ఆయన తెలిపారు. త్వరలో మళ్ళీ మాస్టర్ ప్లాన్ లపై అధ్యాయం చేసి, కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఉత్తరాంధ్ర,విశాఖపట్నంపై ముఖ్యమంత్రి చంద్రబాబుకి ప్రత్యేక అభిమానం ఉందని గంటా తెలిపారు. విశాఖకి ఎన్నో ఏళ్ళ కలగా ఉన్న మెట్రో రైలు త్వరలో రాబోతుందని ఆయన వెల్లడించారు. విశాఖలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ దృష్ట్యా 12 ఫ్లైఓవర్లు ఏర్పాటుచేసేందుకు పరిశీలన చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే త్వరలో భోగాపురం ఎయిర్ పోర్టు కూడా ప్రారంభం కాబోతోందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితిపై ఇప్పటికే ఏడు శ్వేతపత్రాలు విడుదల చేసినట్లు తెలిపారు. మరోవైపు వాలంటీర్ల ప్రమేయం లేకుండా రెండో నెల కూడా పెన్షన్స్ విజయవంతంగా అందజేశామని టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ తెలిపారు. జగన్ పులివెందుల ఎమ్మెల్యే మాత్రమేనని, ప్రతిపక్ష నేత కాదన్నారు. సాధారణ శాసన సభ్యుడు అయిన జగన్ కు మాజీ ముఖ్యమంత్రిగా అసెంబ్లీ లో అన్ని ప్రోటోకాల్స్ కల్పించి గౌరవం ఇచ్చిన గొప్పతనం తమదేనన్నారు. గతంలో టీడీపీకి ఉన్న 23 మంది ఎమ్మెల్యేల్లో కొంతమందిని లాగేస్తే చంద్రబాబుకు ప్రతిపక్ష నేత హోదా పోతుందని జగన్ అన్న విషయం గుర్తుచేశారు.

## లిక్కర్ కేసులో కేజ్రీవాల్ కస్టడీ మరోసారి పొడిగింపు..



ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ముఖ్యమంత్రి కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీ మరోసారి ట్రయల్ కోర్టు పొడిగించింది. ఆగస్టు 20 వరకు జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు నిర్ణయం తీసుకుంది. గురువారం కేజ్రీవాల్‌ను తీహార్ జైలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు హాజరుపరచగా.. కోర్టు రిమాండ్ పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. లిక్కర్ పాలసీ కేసులో ఈడీ అధికారులు మార్చి 21న కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశారు. అనంతరం ఆయన్ను తీహార్ జైలుకు తరలించారు. అనంతరం కోర్టులో బెయిల్ పిటిషన్లు దాఖలు చేసినా తిరస్కరణకు గురయ్యాయి. ఒకానొక సమయంలో మాత్రం ట్రయల్ కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. కానీ సీబీఐ రూపంలో ఆశలు గల్లంతయ్యాయి. దర్యాప్తు సంస్థ ఢిల్లీ హైకోర్టుకు వెళ్లి అడ్డుకోవడంతో కేజ్రీవాల్ విడుదల నిలిచిపోయింది. లోక్‌సభ ఎన్నికల సమయంలో మాత్రం ఎన్నికల ప్రచారం కోసం 21 రోజులు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అనంతరం జూన్ 2న తీహార్ జైల్లో కేజ్రీవాల్ లొంగిపోయారు. అప్పటి నుంచి ఆయన జైల్లోనే ఉంటున్నారు. ఇదిలా ఉంటే జైల్లో కేజ్రీవాల్‌ను చంపేందుకు కుట్ర జరుగుతోందని ఆప్ ఆరోపించింది.

# ఇరాన్ ఎందుకు వెనక్కి తగ్గింది.. ఒంటరైన హిజ్‌బుల్లా.. కారణం ఏమై ఉంటుంది





హమాస్‌ను అంతం చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధం ప్రారంభించి ఆరు నెలలు దాటింది. ఇప్పటికీ హమాస్ ఉగ్రవాదులను వెతికి పట్టుకుని మరీ చంపుతోంది. ఈ క్రమంలో హమాస్ చీఫ్ ఇస్మాయెల్ హనియా హత్యకు గురయ్యాడు. ఈ ఘటనతో ఇటు హమాజ్‌తోపాటు ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌పై రగిలిపోతున్నాయి. హినియాను ఇజ్రాయెల్ బలగాలే చంపాయని ఇరాన్ కూడా అనుమానిస్తోంది. అమెరికా కూడా ఇందుకు సాయం చేసిందని భావిస్తోంది. ఫహద్, హనియా హత్యకు ప్రతీకారం తీర్చుకుంటామని, తాము చేసే దాడులు భయంకరంగా ఉంటాయని ఇరాన్ ఇప్పటికే హెచ్చరించింది. మరోవైపు యుద్ధం వస్తే ఇజ్రాయెల్‌కు ఏ సాయమైనా చేస్తామని అమెరికా ప్రెసిడెంట్ బైడెన్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఇరాన్ ఆచితూచి వ్యవహరిస్తోంది ఇరాన్. మరోవైపు ఇజ్రాయెల్‌పై ప్రతీకారం తీర్చుకోవాలని ఉగ్రవాద సంస్థ హిజ్‌బుల్లా వ్యూహరచన చేస్తోంది. ఇందులో భాగంగా ఉత్తర ఇజ్రాయెల్‌లోని బీట్ హిల్లెల్ నగరంపై డజన్ల కొద్దీ కటియుషా రాకెట్లను ప్రయోగించింది. వాటిల్లో కొన్నింటిని ఇజ్రాయెల్ నిలువరించింది. ఇక ఈ దాడిపై హిజ్‌బుల్లా అధికారిక ప్రకటన చేసింది. కేఫర్ కేలా, డెయిర్ సిరియాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేసిందని, ఫలితంగా ఆ ప్రాంతాల పౌరులు గాయపడ్డారని, అందుకే తాము కటియుషా రాకెట్లను ప్రయోగించినట్లు వెల్లడించింది. వరుస పరిణామాలపై ఇజ్రాయెల్ ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. పారిపోతామంటే ప్రాణభిక్ష పెడతామని, కాదంటే అంతు చూస్తామని హెచ్చరిస్తోంది. అమెరికా సాయం కూడా తీసుకుంటుంది.

### ఇజ్రాయెల్‌కు అండగా అమెరికా

యుద్ధం నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు రక్షణగా, దానికి సాయం చేసేందుకు ఆ ప్రాంతంలో అదనపు యుద్ధ నౌకలను, ఫైటర్ జెట్లను మోహరిస్తున్నట్లు అమెరికా రక్షణ శాఖ చెప్పింది. అదే సమయంలో ఇరాన్ మద్దతు ఇస్తున్న హిజ్‌బుల్లా ప్రాభవం ఎక్కువగా ఉన్న లెబనాన్‌ను ఖాళీ చేయమని పాశ్చాత్య దేశాలు తమ పౌరులకు సలహా ఇచ్చాయి. ఇప్పటికే అనేక విమానయాన సంస్థలు ఈ ప్రాంతానికి రాకపోకల్ని నిలిపివేశాయి.

### భారతీయులను అప్రమత్తం చేసిన ఎంబసీ..

హిజ్‌బుల్లా లీడర్ ఫహద్ షుక్రు, హమాస్ చీఫ్ ఇస్మాయెల్ హరియా హత్య నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని ఇజ్రాయెల్‌లో ఉంటున్న భారతీయులను ఇండియా ఎంబసీ హెచ్చరించింది. వెంటనే లెబనాన్ నుంచి వెళ్లిపోవాలని, తదుపరి ఆదేశాల వరకు అక్కడకు వెళ్లొద్దని సూచించింది. మరోవైపు ఇజ్రాయెల్‌కు వెళ్లే.. ఇజ్రాయెల్ నుంచి వచ్చే విమానాలను ఎయిర్ ఇండియా రద్దు చేసింది. అమెరికా, స్వీడన్, యూకే దేశాలు కూడా లెబనాన్‌లో ఉంటున్న తమ దేశ పౌరులను అలర్ట్ చేశాయి. వెంటనే ఆదేశాన్ని వీడి రావాలని సూచించాయి.

### ఇరాన్ వెనకడుగు..

ఇదిలా ఉంటే.. ఇజ్రాయెల్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించిన ఇరాన్ ఇప్పుడు వెనక్కి తగ్గింది. గతంలో పలుమార్లు ఇజ్రాయెల్‌పై ఇరాన్ రాకెట్లు ప్రయోగించింది. కానీ అవి ఇజ్రాయెల్‌ను ఏమీ చేయలేకపోయాయి. ప్రస్తుత పరిస్థితిలో ఇజ్రాయెల్‌పై యుద్ధ విమానాలతో దాడి చేయలేదు. గ్రౌండ్ అటాక్ చేయలేదు. కేవలం మిసైల్స్ దాడి ఒక్కటే మార్గం. దీనికి హైపర్ సోనిక్ మిసైల్స్ కావాలి. ఇన్నాళ్లు దాచిన మిసైల్స్ బయటకు తీయాలి. గతంలో చేసిన దాడిని జోర్డాన్, పోలండ్, అమెరికా మధ్యలోనే ధ్వంసం చేశాయి . కొన్నింటిని ఇజ్రాయెల్ తిప్పి కొట్టింది. ఈ నేపథ్యంలో మరోమారు మిసైల్స్ ప్రయోగిస్తే అవి లక్ష్యం చేరతాయా లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ఆచితూచి వ్యవహరిస్తోంది.

### రష్యా సాయంతో..

ఇజ్రాయెల్‌పై యుద్ధానికి ఇరాన్ రష్యా సాయం కోరుతోంది. రష్యా నుంచి సూపర్ సోనిక్ మిసైల్స్ తెప్పించే ప్రయత్నం చేస్తోంది. వీటినితో ఇజ్రాయెల్‌ను దెబ్బతీయాలని చూస్తోంది. అయితే ఇందులో సక్సెస్ అయితే ఇరాన్‌కు తిరుగు ఉండదు. కానీ, ఫెయిల్ అయితే మాత్రం ఇరాన్ పరిస్థితి దారుణంగా ఉంటుంది. ప్రపంచలో ఎవరూ ఆ దేశాన్ని పట్టించుకోరు. ఈ నేపథ్యంలోనే ఇజ్రాయెల్‌పై దూకుడు తగ్గించినట్లు తెలుస్తోంది.

# అభివృద్ధి నమూనా మార్చుకోకపోతే..



కేరళ, తమిళనాడు కర్ణాటక మూడు రాష్ట్రాల కూడలిలో వయనాడ్ అందమైన పర్యాటక ప్రాంతం. అందుకే దేశ దేశాల నుండి వచ్చే పర్యాటకులకు అనువుగా వసతులను పెంచి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలనీ, తద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలని భావించారు పాలకులు. ఈ ఆకాంక్ష కూడా సహజమే. కానీ, పర్యావరణం రీత్యా అత్యంత సున్నితమైన ప్రాంతంలో ఇష్టారీతిగా నిర్మాణాలు చేపట్టి, యథేచ్ఛగా ప్రకృతి విధ్వంసం సాగిస్తే అది మొదటికే మోసం అన్న ఇంగిత జ్ఞానం లేకుంటే ఎలా?

### మరుభూమిగా వయనాడ్!

ప్రకృతితో సహజీవనం మరచి ఇటు చట్టబద్ధంగానూ, అటు చట్టవిరుద్ధంగానూ గనుల తవ్వకాలకు అనుమతిస్తే అన్ని రకాలుగా విలయమే తప్ప వికాసం జరుగు తుందా? మనుషుల భద్రత కన్నా మాయదారి వ్యాపారం ఎక్కువా? వయనాడ్ విలయం కేవలం ప్రకృతి సృష్టించింది కాదు. మనుషుల దురాశకు ఫలితం. అభివృద్ధి పేరట మనం సాగిస్తున్న ప్రకృతి వినాశనం తాలూకు విపరిణామం. దాదాపు 350కి పైగా దారుణ మరణాలకు కారణమైన ఈ దుర్ఘటనలో కేరళలోని వయనాడ్ జిల్లా అంతా మరుభూమిగా మారింది. గత నెల 29-30 తేదీల్లో వయనాడ్ ప్రాంతంలో అసాధారణమైన వర్షం కురవడం, కొండ చరియలు విరిగిపడంతో ఊళ్లకు ఊళ్లు బురదలో కూరుకుపోయాయి. ఈ విపత్తులో చిక్కిన బాధితుల ఆర్తనాదాలతో వయనాడ్ కొండలు మొత్తం ప్రతిధ్వనిస్తున్నాయి. కనీవినీ ఎరుగని రీతిలో సంభవించిన ఈ విపత్తు నుండి ప్రజలను కాపాడేందుకు యుద్ధ ప్రాతి పాదికపై సహాయక చర్యలు చేపట్టారు.

### సిఫార్సులు కష్టంగా ఉన్నాయని..

కేరళ సహా పడమటి కనుమలు వ్యాపించిన ప్రాంతమంతా ఇలాంటి ప్రమాదాలు పొంచి ఉన్నాయని కొన్నేళ్లుగా పర్యావరణ నిపుణులు హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు. 2011లోని కేంద్రం పడమటి కనుమల పరిరక్షణకై పర్యావరణ వేత్త మాధవ్ గాడ్గిల్ సారధ్యంలో నిపుణుల కమిటీ వేసింది. అరుదైన జీవజాలానికి ఆవాసమైన దట్టమైన అరణ్యాలు ఉన్నందువల్ల గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, గోవా, కేరళకు విస్తరించిన పడమటి కనుమల్లో 75 శాతం విస్తరించిన ప్రాంతాన్ని పర్యావరణ రీత్యా సున్నితమైనదిగా ప్రకటించాలని గాడ్గిల్ కమిటీ సిఫార్సు చేసింది. ఈ కమిటీ నివేదిక ఇచ్చి 13 ఏళ్లు దాటింది. కానీ వరుసగా రాష్ట్రాల ప్రభుత్వాలు వాణిజ్యపరంగా లాభాలను ఆశించి సిఫారసులు కఠినం గా ఉన్నాయని, ఆర్థిక అభివృద్ధికి, ప్రజల జీవనోపాధికి నష్టం కలుగుతుందని సాకులు చెప్పాయి. పైగా అభివృద్ధి రేసులో పడి కొండలను తొలిచి టూరిస్టుల ఆకర్షణకు భారీగా ఎత్తైన హోటళ్లు, లాడ్జిలు ఇతర నిర్మాణాలను చేపట్టాయి. జల విద్యుత్ కేంద్రాలు చేపట్టాయి. కేరళలో టూరిస్ట్ రిసార్ట్స్ కల్చర్ భారీగా పెరిగింది. అక్రమ తవ్వకాలకు అంతే లేదు. సున్నిత పర్యావరణ ప్రాంతంలోని ఈ తప్పుడు అభివృద్ధి నమూనాను ఇకనైనా మార్చుకోకపోతే భవిష్యత్తు ఇంకా దుర్భరమవుతుంది. వయనాడ్‌లో జరిగిన ఘటనపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం విమర్శించుకుంటున్నాయి. ప్రస్తుతం రాజకీయాలకు ఇది తరుణం కాదు. ఇప్పుడు ఈ రెండు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కలిసి పనిచేయాలి. దేశంలో ఇతర రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఉమ్మడిగా దీన్ని జాతీయ విపత్తుగా భావించి ఎదుర్కోవాలి. కేరళ రాష్ట్రానికి అన్ని విధాలా తక్షణ సహాయం అవసరం.

# టాక్స్ టెర్రరిజం !



జీవిత, ఆరోగ్య బీమా పాలసీల ప్రీమియంలపై 18 శాతం జిఎస్‌టి విధించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం అత్యంత దుర్మార్గం. ఆపద వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం ఆ కష్టాన్ని సైతం ఖజానాను నింపుకోవడానికి మార్గంగా చూడటం అమానుషం! సొంత పార్టీ నుండే వ్యతిరేకత వ్యక్తమవుతున్నా, సీనియర్ నేతలే ఈ నిర్ణయాన్ని తప్పు పడుతున్నా మోడీ ప్రభుత్వం మాత్రం కష్టకాలంలోనూ ప్రజల మూలుగులను పీల్చి పిప్పి చేయాలనే భావిస్తోంది. అందుకే ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని టాక్స్ టెర్రరిజంగా అభివర్ణిస్తున్నాయి. జిఎస్‌టిలో వివిధ వస్తువులు, సేవలపై సున్నా నుండి గరిష్టంగా 28 శాతం వరకు పన్నులు విధించవచ్చు. ఈ పట్టికలో చివరి నుండి రెండవ స్థానంలో ఉన్న 18 శాతం జిఎస్‌టిని బీమాపై పాలసీలపై విధిస్తున్న కేంద్రం బంగారంపై మూడు శాతం, వజ్రాలపై 0.25 శాతం మాత్రమే పన్ను వసూలు చేస్తుండటం గమనార్హం. కొన్ని సంవత్సరాలుగా బీమా కంపెనీలు రకరకాల కారణాలు చెబుతూ ప్రీమియం మొత్తాలను ఇష్టా రాజ్యంగా పెంచుతున్నాయి. ఈ పెంపును నియంత్రించే ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు చేయలేదు. రెండు సంవత్సరాల క్రితం 22 సంవత్సరాలున్న ఒక వ్యక్తి ఐదు లక్షల రూపాయల బీమా మొత్తానికి పది వేల రూపాయలు ప్రీమియంగా చెల్లించే పరిస్థితి ఉంటే, ఈ ఏడాది ఆ ప్రీమియం 15 వేల రూపాయలకు చేరింది. ఇదే తలకు మించిన భారంగా మారుతుండటంతో అనేక మంది తమ పాలసీలను రద్దు చేసుకుంటున్నారు. ఇప్పుడు 18 శాతం జిఎస్‌టి విధించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో ఈ సంఖ్య మరింత పెరుగుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అదే జరిగితే, 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడం ఎలా ఉన్నప్పటికీ రోగగ్రస్థ దేశంగా మారే ప్రమాదం ఉంది. నయా ఉదారవాద విధానాలు అమలు చేస్తున్న పాలక వర్గాలు ఒక వ్యూహం ప్రకారం దేశ వ్యాప్తంగా ప్రభుత్వ వైద్య వ్యవస్థను నిర్వీర్యం చేశాయి. వైద్య సేవల కోసం ప్రైవేటు రంగంపై ఆధారపడక తప్పని స్థితిని సామాన్యులకు కల్పించాయి. ప్రైవేటు రంగానికి లాభాల లెక్కలే కీలకం కావడంతో వైద్యం సాధారణ ప్రజలకు అందని ద్రాక్షగా మారింది. ప్రభుత్వ వైద్య రంగాన్ని తిరిగి పట్టాలెక్కిస్తామంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాటలు చెబుతున్నప్పటికీ ఆచరణలో అవి అమలుకు నోచుకోవడం లేదు. ఈ పరిస్థితే వైద్య రంగంలో బీమా ఆవశ్యకతను పెంచాయి. ఈ ఏడాది ప్రారంభంలో దేశంలోని నాలుగు రాష్ట్రాల్లో లండన్ స్కూల్ ఆఫ్ హైజిన్ అండ్ ట్రాపికల్ మెడిసిన్ సంస్థ టి.బి రోగులపై ఒక సర్వే నిర్వహించగా 30 నుండి 61 శాతం మంది ఆర్థిక సమస్యల కారణంగా పూర్తి స్థాయిలో చికిత్సను తీసుకోలేకపోయారని తేలింది. వీరికి ఆరోగ్య బీమా ఉండి ఉంటే పరిస్థితి మెరుగ్గా ఉండేదని ఆ సంస్థ పేర్కొంది. ఆరోగ్యశ్రీ వంటి ప్రభుత్వ పథకాలు అనేక రాష్ట్రాల్లో అమలవుతున్నప్పటికీ దేశ వ్యాప్తంగా 2021 గణాంకాల ప్రకారం 40 కోట్ల మంది ఎటువంటి ఆరోగ్య బీమా లేకుండా ఉన్నారు. మరోవైపు ప్రభుత్వ బీమా పథకాలకు నిధుల కొరత వెంటాడుతుండటంతో అనేక రాష్ట్రాల్లో కార్పొరేట్ ఆస్పత్రులు వైద్య సేవలను నిరాకరిస్తున్నాయి. తాజా గణాంకాల ప్రకారం నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ బారిన పడి దేశంలో ఏటా 58 లక్షల మంది మృత్యువాత పడుతున్నారు. మెర్సర్ మార్ష్ బెనిఫిట్స్ (ఎమ్ఎమ్‌బి) హెల్త్ ట్రెండ్స్ నివేదిక ప్రకారం ఆసియా ఖండంలోని మెడికల్ క్లయిమ్‌లలో 55 శాతం క్యాన్సర్, 43 శాతం రక్తప్రసరణ వ్యవస్థ ఆధారిత వ్యాధులు ఉంటున్నాయి. మన దేశంలోనూ దాదాపుగా ఇదే పరిస్థితి నెలకొంది. జీవన శైలిలో మార్పులు, పెరుగుతున్న ఆరోగ్య సంరక్షణ ఖర్చుల కారణంగా ఆరోగ్య బీమా, జీవిత బీమా పాలసీలను కొనుగోలు చేయడం తప్పనిసరి అవసరంగా మారింది. ఒక్క ఆరోగ్య బీమా ప్రీమియంల పైనే ప్రభుత్వానికి గత ఆర్థిక సంవత్సరంలో 8,263 కోట్ల రూపాయలు వసూలైందని కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో తెలిపారు. అది చాలదన్నట్లు మరింతగా ప్రజల నుండి వసూళ్లు చేయాలని కేంద్రం భావిస్తోంది. 18 శాతం జిఎస్‌టి విధించడం ద్వారా ఏటా 24 వేల కోట్ల రూపాయలు కేంద్ర బొక్కసానికి చేరుతాయని అంచనా! ప్రజల రక్త మాంసాలతో ఖజానాను నింపాలని చూడటం సబబు కాదు. దుర్మార్గమైన ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలి.

# 413కు చేరిన వయనాడ్ మృతుల సంఖ్య



కేరళలోని వయనాడ్‌లో భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటంతో చుట్టుపక్కల ప్రాంతాలు కకావికలమయ్యాయి. ఈ భారీ విపత్తుకు బలయినవారి సంఖ్య 413కి చేరింది. ఇంకా 152 మంది ఆచూకీ తెలియాల్సివుంది. వారి కోసం 10వ రోజు(గురువారం)కూడా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. కేంద్ర అధికారుల బృందం నేతృత్వంలో రక్షణ ఏజెన్సీలకు చెందిన వెయ్యిమందికిపైగా సభ్యులు గురువారం తెల్లవారుజాము నుంచే సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారు. గత కొన్ని రోజులుగా వయనాడ్, మలప్పురం జిల్లాలోని చలియార్ నది గుండా వెళ్లే ప్రాంతాల్లో ఈ బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయి. నది నుండి మృతదేహాలను, శరీరభాగాలను వెలికితీసి తొలుత వాటిని డీఎన్‌ఏ పరీక్షకు పంపి, అనంతరం వాటిని గుర్తిస్తున్నారు. ఆ తరువాత ఆ మృతదేహాలను ఖననం చేస్తున్నారు. ఆనంతరం ఆయా సమాధుల ముందు నంబర్ల రాసి, డీఎన్ ఏ రిపోర్టు ఆధారంగా బంధీకులకు అధికారులు తెలియజేస్తున్నారు. విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో వందకుపైగా సహాయక శిబిరాలు ఏర్పాటు చేయగా, 10వేలమందికిపైగా బాధితులు వీటిలో ఆశ్రయం పొందుతున్నారు. బాధితులకు మూడు దశల్లో పునరావాసం కల్పిస్తామని మంత్రివర్గ ఉపసంఘం తెలిపింది.

### రాజ్యసభలో వినేశ్ ఫొగట్ అంశం ..

# విపక్షాలపై ధన్‌ఖడ్ ఆగ్రహం



న్యూఢిల్లీ: రాజ్యసభ్య నుంచి ఇండియా కూటమి సభ్యులు వాకౌట్ చేశారు. పారిస్ ఒలింపిక్స్ 2024లో రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌పై అనర్హత వేటు వేయడంపై చర్చకు అనుమతించకపోవడంతో ఇండియా కూటమి సభ్యులు రాజ్యసభ్య నుంచి వాకౌట్ చేసినట్లు తెలిపారు. పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు నాలుగో పతకం ఖాయమైన తర్వాత బుధవారం అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. 50 కేజీల కేటగిరీ ఫైనల్లో తలపడాల్సిన మన రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌పై అనర్హత వేటు పడింది. పోరుకు కొన్ని గంటల ముందు నిర్వహించే వెయింగ్‌లో ఆమె బరువు 50 కేజీల 100 గ్రాములుగా వచ్చింది. ఉండాల్సిన బరువు కన్నా 100 గ్రాములు ఎక్కువుంది. దాంతో నిబంధనల ప్రకారం ఆమెను డిస్‌క్వాలిఫై చేస్తు న్నట్లు ప్రకటించారు. ఈ తరుణంలో గురువారం రాజ్యసభలో వినేశ్ ఫొగాట్ డిస్‌క్వాలిఫై అంశంపై చర్చ జరపాలని ప్రతిపక్ష ఇండియా కూటమి నేతలు పట్టుబట్టారు. దీనిపై రాజ్యసభ చైర్మన్ రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఒక్కరికే (ప్రతిపక్షాలను ఉద్దేశిస్తూ) హృదయం ఉన్నట్లు మాట్లాడుతున్నారు. దేశం మొత్తం ఆమె పరిస్థితి చూసి బాధపడుతోంది. మీరిలా ప్రతీ (ఒలింపిక్స్‌లో డిస్‌క్వాలిఫై) అంశాన్ని రాజకీయం చేస్తే ఆమెను అవమానించినట్లు కాదా అని వ్యాఖ్యానించారు. ప్రతి స్పందనగా విపక్షనేతలు నినాదాలు చేయడంతో.. ఆగ్రహించిన ధన్‌కర్ కుర్చీలోంచి లేచి వెళ్లిపోయారు. అనంతరం, సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ఇండియా కూటమి నేతలు ప్రకటించారు. వినేశ్ ఫొగాట్ ఒలింపిక్స్ అనర్హతకు సంబంధించిన అంశంపై చర్చించాలని మేము కోరాం. కానీ ప్రభుత్వం సిద్ధంగా లేదు అని కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ మీడియాతో మాట్లాడారు. ఒలింపిక్స్‌లో డిస్‌క్వాలిఫై కావడంతో వినేశ్ ఫొగాట్ రిటైర్మెంట్ ప్రకటించారు. ఆమె రిటైర్మెంట్‌పై స్పందించిన తివారీ.. ఆశ కోల్పోవద్దని, దేశం మొత్తం ఆమెకు అండగా నిలుస్తోందని వ్యాఖ్యానించారు.

# 10న ప్రధాని మోదీ వయనాడ్ సందర్శన



ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ ఆగస్టు 10న కేరళలోని వయనాడ్‌లో పర్యటించనున్నారు. వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడటంతో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం చోటుచేసుకుంది. కేరళలో ప్రస్తుత పరిస్థితులను సమీక్షించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ఆగస్టు 10న వయనాడ్‌లో పర్యటించనున్నారు. గతంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, ఆయన సోదరి ప్రియాంక గాంధీ వాద్రా వయనాడ్‌లో పర్యటించారు. బాధితులను పరామర్శించారు. ప్రస్తుతం కేరళలో సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. ఉత్తర కేరళలోని వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడిన ప్రాంతాలలో 10వ రోజు(గురువారం) కూడా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. శిథిలాల కింద చిక్కుకున్న అవశేషాలను వెలికితీసేందుకు పెద్ద సంఖ్యలో స్నిఫర్ డాగ్‌లను మోహరించారు. ఐఎఎఫ్ హెలికాప్టర్లు చలియార్ నది వెంబడి ప్రాంతాలలో ప్రత్యేక శోధన బృందాలను ల్యాండ్ చేయడానికి ఉపయోగిస్తున్నారు. కొండచరియలు విరిగిపడిన ప్రాంతంలోని బాధితులకు తాత్కాలిక పునరావాసం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. పునరావాసం మూడు దశల్లో జరుగుతుందని రాష్ట్ర మంత్రివర్గ ఉపసంఘం తెలిపింది.

### బంగ్లాదేశ్ సంక్షోభం: ఒడిశా అప్రమత్తం..

# తీరంలో గస్తీ పెంపు



అశాంతితో దెబ్బతిన్న బంగ్లాదేశ్ నుండి భారత్‌లోకి చొరబడాలని చూస్తున్న అక్కడి ప్రజలను అడ్డుకునేందుకు ఒడిశా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని 480 కిలోమీటర్ల తీరప్రాంతంలో నిఘాను మరింతగా పెంచింది. ఈ విషయాన్ని సీనియర్ పోలీసు అధికారి ఒకరు మీడియాకు తెలిపారు. ఒడిశా అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్) సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ బంగ్లాదేశ్‌కు చెందిన పలువురు చిన్న పడవలను ఉపయోగించి ఒడిశాలోకి అక్రమంగా ప్రవేశిస్తుంటారన్నారు. ఇప్పుడు బంగ్లాదేశ్‌లో అశాంతి నెలకొన్న సమయంలో, అక్కడి నేరస్తులు జైలు నుండి బయటకు వచ్చినట్లు వార్తన్నయని, అందుకే తాము మరింత అప్రమత్తం అయ్యామన్నారు.లు వస్తున్నాయని అన్నారు. అలాంటి వారు భారత్‌లోకి చొరబడేందుకు ప్రయత్నించే అవకాశాలు నేరస్తులలో పాటు సామాన్యులు కూడా ఒడిశాలోకి చొరబడే అవకాశం ఉన్నందున రాష్ట్రంలోని 18 మెరైన్ పోలీస్ స్టేషన్లను హై అలర్ట్‌లో ఉంచామన్నారు. మరోవైపు ఒడిశాలోకి బయటి వ్యక్తుల అక్రమ ప్రవేశాన్ని నిరోధించేందుకు ప్రత్యేకించి రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం అన్ని కోస్తా జిల్లాల పోలీసు సూపరింటెండెంట్‌లను ఆదేశించింది. కేంద్రపారా, జగత్‌సింగ్‌పూర్, భద్రక్ తదితర జిల్లాలపై నిఘా సారించినట్లు పోలీసు అధికారి ఒకరు తెలిపారు.

# లోక్‌సభ స్పీకర్ అధికారాలపై అఖిలేష్ యాదవ్ సంచలన ఆరోపణ.. కౌంటర్ ఇచ్చిన అమిత్ షా




న్యూఢిల్లీ: సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ పార్లమెంట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా హక్కులను కాలరాస్తున్నారని, ఆయన కోసం ప్రతిపక్షాలు పోరాడాల్సి వస్తోందని ఆరోపించారు. వక్ఫ్ (సవరణ) బిల్లుపై చర్చ సందర్భంగా అఖిలేష్ యాదవ్ ఈ వ్యాఖ్యలు చేశారు. "మీ హక్కులు, మా హక్కులను హరించివేస్తున్నారు. ప్రజాస్వామ్యానికి మీరే (స్పీకర్) న్యాయమూర్తి. కానీ మీ హక్కులు హరించివేస్తున్నారని నేను విన్నాను. మీ కోసం మేము పోరాడాలి" అని అన్నారు. అఖిలేశ్ యాదవ్ చేసిన ఈ వ్యాఖ్యలపై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కౌంటర్లు ఇచ్చారు. ఈ వ్యాఖ్యలు స్పీకర్‌ను అవమానించడమేనని, స్పీకర్ హక్కులు ప్రతిపక్షానికి చెందినవి కావని ఆయన వ్యాఖ్యానించారు. స్పీకర్ హక్కులు సభ మొత్తానికి చెందుతాయని, ఈ విధంగా మాట్లాడడం సరికాదని అన్నారు. స్పీకర్ హక్కుల పరిరక్షించేది తమరు కాదని అమిత్ షా సెటైర్లు వేశారు. కాగా ఈ వ్యాఖ్యలపై స్పీకర్ ఓం బిర్లా కూడా స్పందించారు. తనపైనా, సభలోని ఇతర సభ్యులు ఎలాంటి వ్యాఖ్యలు చేయకూడదని, తాను ఇదే కోరుకుంటున్నానని అన్నారు. స్పీకర్ స్థానంపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయకూడదని వ్యాఖ్యానించారు.

సభలో వక్ఫ్ బిల్లు..

ఇండియా కూటమి పక్షాల నిరసన మధ్య కేంద్రప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును లోక్‌సభలో మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ముస్లిం సమాజం మెచ్చుకునేదిగా ఉందన్నారు. వక్ఫ్ బోర్డు చట్టంలో ఉన్న లొసుగులను సరిచేయడం కోసమే ఈ బిల్లు తీసుకొచ్చామన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు చట్టాన్ని సరిగ్గా రూపొందించలేదన్నారు. ఈ బిల్లు రాజ్యాంగంలోని ఏ అధికరణకు వ్యతిరేకంగా లేదన్నారు. రాజకీయ కారణాలతో బిల్లు తీసుకొచ్చారని విపక్షాలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని కిరణ్ రిజిజు సభలో స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో న్యాయం అందిరకీ ఒకేలా ఉండాలన్నారు. మతాలవారీ న్యాయం ఉండదన్నారు.ఈ బిల్లు ద్వారా ఎవరి హక్కులను హరించడంలేదని, ముస్లిం సమాజంలో అందరికీ హక్కులు కల్పించే ఉద్దే సవరశంతో ఈణ బిల్లు తీసుకొస్తున్నామన్నారు. బిల్లుపై సంప్రదింపులు చేయకుండా.. ఏకపక్షంగా తీసుకొచ్చారని విపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. 2014 తర్వాత వక్ఫ్ బోర్డు చట్టంపై ప్రజల నుంచి అభిప్రాయాలు స్వీకరించామని, ఎంతోమంది ప్రజలతో మాట్లాడి.. వారి అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాత మాత్రమే ఈ బిల్లు తీసుకొచ్చామన్నారు. అనేకమంది ముస్లిం పెద్దలు, ముస్లిం సంస్థలను కలిసి వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకుని దానికి అనుగుణంగా బిల్లు తీసుకొచ్చినట్లు కిరణ్ రిజిజు చెప్పారు. ఆన్‌లైన్‌లో కూడా ప్రజల అభిప్రాయాలు స్వీకరించామన్నారు. ఎవరిని సంప్రదించకుండా బిల్లు తీసుకొచ్చామనడం సరికాదన్నారు.

# లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లు.. కేంద్రం వర్సెస్ విపక్షాలు



న్యూఢిల్లీ: బిల్లును సమర్థించుకున్న రిజిజు

మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వాలు వక్ఫ్ చట్టంలోని సమస్యలను పరిష్కరించలేకపోయినందున తమ ప్రభుత్వం సవరణలు తీసుకురావాల్సి వచ్చిందన్నారు. 'మీకు చేతకాకపోవడంతో ఈ సవరణలు తీసుకురావాల్సి వచ్చింది. మేం ఎన్నికైన ప్రజాప్రతినిధులం, ఈ బిల్లుకు మద్దతివ్వండి, కోట్లాది మంది ప్రజల మన్ననలు పొందుతారు.. కొందరు వక్ఫ్ బోర్డులను కబ్జా చేశారు. సామాన్య ముస్లింలకు న్యాయం చేసేందుకు ఈ బిల్లు తీసుకొచ్చాం. రాష్ట్ర వక్ఫ్ బోర్డులు మాఫియాగా మారాయని చాలామంది ప్రతిపక్ష నాయకులు నన్ను వ్యక్తిగతంగా కలిసి చెప్పారు. నేను వారి పేర్లను బహిరంగంగా చెప్పి వారి రాజకీయ జీవితాన్ని నాశనం చేయలేను' అని రిజిజు తెలిపారు.

ఇది రాజ్యాంగ విరుద్ధ బిల్లు: కాంగ్రెస్

ఇది క్రూరమైన బిల్లు అని, రాజ్యాంగంపై దాడి చేయడమేనని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ వ్యాఖ్యానించారు. కేంద్రం మత స్వేచ్ఛను ఉల్లంఘిస్తోందని మండిపడ్డారు. వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులను నియమించాలనే నిబంధనను ఆయన వ్యతిరేకించారు.

ముస్లింల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలి: వైఎస్సార్‌సీపీ

ఈ బిల్లును వైఎస్సార్‌సీపీ వ్యతిరేకించింది. బిల్లును సభలో ప్రవేశపెట్టే ముందు ముస్లింల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని ఎంపీ మిథున్ రెడ్డి కోరారు. ఇక, ఈ బిల్లును వైఎస్సార్‌సీపీ, టీఎంసీ, ఎస్పీ, కాంగ్రెస్, మజ్లిస్, కమ్యూనిస్ట్ పార్టీలు వ్యతిరేకించాయి. అలాగే, టీడీపీ, జేడీయూ, అన్నాడీఎంకే పార్టీలు ఈ బిల్లుకు మద్దతు తెలిపాయి.

రాజకీయ కుట్రతోనే సవరణ బిల్లు: ఎస్పీ

రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేందుకు కేంద్రం కుట్ర చేస్తోందని సమాజ్‌వాదీ పార్టీ విమర్శలు గుప్పించింది. రాజకీయ కోణంలో భాగంగా ఈ బిల్లును కేంద్రం ప్రవేశపెట్టినట్లు ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ మండిపడ్డారు. ఎన్నికల ద్వారా ప్రజాస్వామ్య ప్రక్రియ కొనసాగుతున్నప్పుడు.. బోర్డులో సభ్యులను ఎందుకు నామినేట్ చేయాలని ప్రశ్నించారు. ఏ మత సంస్థలలోనూ తమ కమ్యూనిటీకి చెందని వ్యక్తులు భాగస్వామ్యంగా ఉండరని, వక్ఫ్ సంస్థల్లో ముస్లిమేతరులను చేర్చడంలో ప్రయోజనం ఏంటని ప్రశ్నించారు. అంతకముందు వక్ఫ్ బోర్డులకు చెందిన భూములను సవరణల ముసుగులో విక్రయించాలని బీజేపీ భావిస్తోందని అఖిలేష్ యాదవ్ ఆరోపించారు. 'వక్ఫ్ బోర్డ్ సవరణలన్నీ కేవలం ఒక సాకు మాత్రమే. రక్షణ, రైల్వే, నాజుల్ భూముల మాదిరి వక్ఫ్ భూములను విక్రయించడమే కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది' అంటూ ట్విటర్‌లో పేర్కొన్నారు.

స్టాండింగ్ కమిటీకి పంపాలి: ఎన్సీపీ

బిల్లును సభకు తీసుకురావడానికి ముందు ప్రభుత్వం సమగ్ర సంప్రదింపులు జరపలేదని ఎన్సీపీ(శరద్ పవార్) ఎంపీ సుప్రియా సూలే అన్నారు. విస్తృత సంప్రదింపుల కోసం ఈ బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపాలని డిమాండ్ చేశారు. ఇత ఉన్నపళంగా కేంద్రం ఈ బిల్లు తీసుకురావడానికి వక్ఫ్ బోర్డులో అకస్మాత్తుగా ఏమి జరిగింది అని ప్రశ్నించారు. ఇది మైనారిటీ వర్గానికి వ్యతిరేకమని డీఎంకే ఎంపీ కనిమొళి విమర్శించారు. హిందూ దేవాలయాలను నిర్వహించడం క్రిస్టియన్, ముస్లింలకు సాధ్యమవుతుందా? అని ప్రశ్నించారు. ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్‌కు చెందిన మహమ్మద్ బషీర్, సిపిఎంకు చెందిన కె రాధాక్రిష్ణ కూడా ఈ బిల్లును వ్యతిరేకించారు

మత స్వేచ్ఛకు భంగం: ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ..

వక్ఫ్ బిల్లుతో మత స్వేచ్ఛకు భంగం కలుగుతుంది. వక్ఫ్ సవరణ బిల్లు ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తుంది. న్యాయవ్యవస్థ స్వతంత్రతకు, అధికారాల విభజనకు విఘాతం కలిగిస్తుంది. వక్ఫ్ ఆస్తులు మతపరమైన కార్యక్రమాల నిర్వహణ కోసం ఉన్నాయి. ఆర్టికల్-25కి భంగం కలిగేలా ఈ బిల్లు ఉంది. అల్లా పేరు మీద ఆస్తిని విరాళంగా ఇచ్చే అవకాశం లేకుండా చేశారు. దర్గా, మసీదుల ఆస్తులను లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు కాగా వక్ఫ్ చట్ట సవరణ బిల్లును కేంద్రం ప్రవేశపెట్టింది. ఆ చట్టంలో కీలక మార్పులు తెచ్చే దిశగా కేంద్రమంత్రి కిరణ్ రిజిజు దీనిని తీసుకువచ్చారు. ఈ బిల్లుకు టీడీపీ, జేడీయూ, అన్నాడీఎంకే మద్దతు తెలిపాయి. బిల్లుపై విపక్షాలు అభ్యంతరం తెలిపాయి రాష్ట్ర వక్ఫ్ బోర్డుల అధికారులు, వక్ఫ్ ఆస్తుల రిజిస్ట్రేషన్, సర్వే, ఆక్రమణలు తొలగింపుకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడమే ఈ చట్టం లక్ష్యం. 1995 వక్ఫ్ చట్టంలోని 44 సెక్షన్లను సవరించాలని కోరుతూ కేంద్రం ఈ బిల్లును ప్రతిపాదించింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్ బోర్డులలో ఇద్దరు మహిళలు తప్పనిసరిగా ఉండాలని, వక్ఫ్ బోర్డు ద్వారా వచ్చే డబ్బును ప్రభుత్వం సూచించిన పద్ధతిలో వితంతువులు, విడాకులు తీసుకున్నవారు, అనాథల సంక్షేమానికి ఉపయోగించాలని బిల్లు ప్రతిపాదిస్తుంది. మహిళల వారసత్వ సంపదకు రక్షణ కల్పించాలన్నది మరో కీలక ప్రతిపాదన. అంతేగాక వక్ఫ్ సంస్థల్లో ముస్లిమేతర సభ్యులను చేర్చాలనే నిబంధన ప్రతిపాదిత చట్టంలో వివాదాస్పద అంశంగా మారింది.

# తీరనున్న ప్రజల 'పానీ' పాట్లు..

### - రూ.308 కోట్లతో విజయనగర గ్రామాలకు తుంగభద్ర నీరు

### - హెూస్పేట ప్రజల తాగునీటి కష్టాలకు ఇక ఫుల్‌స్టాప్






బళ్లారి(బెంగళూరు): ఇంటిముందర చెరువు ఉన్నా, తాగడానికి మాత్రం నీళ్లు లేని పరిస్థితి హెూస్పేట నగర ప్రజలది. వారికి సమీపంలోనే టీబీ డ్యాం ఉన్నా నగరానికి తాగునీటి సరఫరాలో అన్నీ అడ్డంకులే. వాటినన్నంటినీ అధిగమిస్తూ ఇంతకాలం తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న జిల్లా ప్రజల కోసం అధికారులు కొత్త నీటిప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రూ.308 కోట్ల కర్ణాటక మైనింగ్ ఎన్విరాన్‌మెంట్ రిహెూబిలిటేషన్ కార్పొరేషన్ (కేఎంఇఆర్‌సీ) నిధులతో ఈ నీటి ప్రాజెక్టు నిర్మాణానికి ప్రణాళిక రచించారు. ఇందుకోసం తుంగభద్ర జలాశయం లోని డెడ్ స్టోరేజీ నీటిని వినియోగించుకుంటారు. పావగడ ప్రాజెక్టు దగ్గర ప్రత్యేక జాక్వెల్ నిర్మించి, టీబీ డ్యాం రెండో ట్రీట్‌మెంట్ ప్లాంట్ వద్ద కొండపైన భారీ ట్యాంకు నిర్మిస్తారు. అక్కడే వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అక్కడ నుండి నగరంలోని అన్ని ఓవర్ హెడ్ ట్యాంకులకు నీటిని సరఫరా చేసేలా ప్రణాళిక రూపొందించారు. గతంలో ఈ నీటిప్రాజెక్టు రిపోర్టును కేఎంఇఆర్‌సీకి పంపారు. మొత్తం వ్యయం రూ. 308.93 కోట్లలో 80శాతం అంటే రూ. 250 కోట్లు మంజూరు అవుతుందని అంచనా వేశారు. మిగిలిన 20 శాతం నిధులు ప్రజా విరాళాల ద్వారా సేకరించాలని భావించారు. అవేవీ లేకుండానే వంద శాతం కేఎంఇఆర్‌సీ నిధులతో ఈ నీటి ప్రాజెక్టును నిర్మించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఇందుకు సంబంధించి ఆదేశాలు అందగానే మరి కొన్నిరోజుల్లో టెండర్లు కూడా పిలవనున్నారు. హెూస్పేట్ నగరంలో ప్రస్తుతం 2.91 లక్షల జనాభా ఉంది. 2055 నాటికి జనాభా 5.50 లక్షలకు పెరుగుతుందని అం సమీపంలోని కొండపై 10 ఎకరాల రెవెన్యూ భూమి ఉంది. ఇక్కడ ట్యాంక్, నీటి శుద్ధనా వేశారు. వాటన్నింటిని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రణాళిక రూపొందించారు. టీబీ డ్యాంధీకరణ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ప్రణాళిక రూపొందించారు. ఇక్కడ నుంచి ట్యాంకులకు పంపింగ్ లేకుండానే నీరు సాఫీగా ప్రవహిస్తుంది. అందుకే ఎత్తుగా ఉండే ఈ ప్రాంతాన్ని ఎన్నుకున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టు పూ ర్తయితే ఇంటింటికీ నీరు సరఫరా అవుతుందని అధికారులు తెలిపారు. మొత్తం మీద రూ. 308 కోట్లతో నిర్మాణం చేపట్టే ఈ నీటి ట్యాంకు వల్ల భవిష్యత్తులో విజయనగర జిల్లా(%ఎఱఓఖుఋస్త్రుతీఖుఎ ఐఅర్‌తీఅష్%)లోని మెజారిటీ గ్రామాలకు తాగునీటి ఇబ్బంది ఉండదని విజయనగర డీసీ ఎంఎస్ దివాకర్ తెలిపారు.